

నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

చిత్తూరు తిరుపతి

సోమవారం 23 ఫిబ్రవరి 2026

పేజీలు 12


# విజయోస్తు.. బాలికా..!

నేటి నుంచి ఇంటర్మీడియట్ పరీక్షలు ప్రారంభం..



-జిల్లాలో 84 పరీక్షా కేంద్రాలు... సీసీకెమెరాల నిఘా నీడలో పరీక్షలు
-నేడు ఫస్ట్ ఇయర్ అప్షనల్ లాంగ్వేజ్ పరీక్ష
-నూతన సిలబస్ ఈ తొలిసారి పరీక్షలు రాయనున్న 30వేల మంది విద్యార్థులు
-రేపటి నుంచి సెకండ్ ఇయర్ పరీక్షలు ప్రారంభం
- సర్వం సిద్ధమంటున్న అధికార యంత్రాంగం

-నిమిషం ఆలస్యమైనా అనుమతి నిరాకరణ



**క్షేత్రస్థాయి తనిఖీలు..**

- 4ప్లైయింగ్, 10 సిట్టింగ్ స్క్వాడ్లు
- సీసీటీవీ లైవ్ స్ట్రీమ్ లు -100

జిల్లాలో పరీక్షల సందడి మొదలైంది. ఇంటర్మీడియట్ పబ్లిక్ పరీక్షలు సోమవారం ను ప్రారంభంకాను న్నాయి. విద్యార్థులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా పరీక్షా కేంద్రాలలో అన్ని ఏర్పాటు పూరి చేసినటు అధికారులు తెలిపారు. జిల్లావ్యాప్తంగా 84 పరీక్షా కేంద్రాలలో ఉదయం 9 నుంచి మధ్యాహ్నం 12గంటల వరకు జరగనున్న పరీక్షలకు సుమారు 61వేల మంది విద్యార్థులు హాజరుకానున్నారు. ఇప్పటికే పశ్నాపత్రాలు జిల్లాలోని ప్రధాన పోలీస్టేషన్లలో భద్రపరిచారు. ఇన్విజిలేటర్లతో నియామక ప్రక్రియను పూర్తి చేసిన అధికారులు అన్ని పరీక్షా కేంద్రాలలో సీసీకెమెరాల ఏర్పాటు చేశారు. 4 ప్లైయింగ్, 10 సిటింగ్ స్క్వాడ్లతో పాటు జిల్లా స్థాయి అధికారుల బృందం పరీక్షా కేంద్రాలను పరిశీలించనున్నారు.

**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్**

5లో..

**జిల్లా సమాచారం..**

| | |
|---|---|
| - ప్రభుత్వ జూనియర్ కళాశాలలు | - 72 |
| - ప్రైవేటు, కార్పొరేట్ కళాశాలలు | - 109 |
| - జిల్లా వ్యాప్తంగా పరీక్షా కేంద్రాలు | - 84 |
| - ఇన్విజిలేటర్లు | - 1632 |
| - ఫస్ట్ ఇయర్ పరీక్షలకు హాజరుకానున్న విద్యార్థులు | - 30,319 |
| - సీనియర్ ఇంటర్ పరీక్షలకు హాజరుకానున్న విద్యార్థులు | - 30.696 |



5లో

# కోడెగిత్తల జోరు.. యువకుల బేజారు

- చంద్రగిరి గ్రామంలో జల్లికట్టు సంబరాలు
- ఇరు వర్గాల మధ్య ఘర్షణ
- పలువురి యువకులకు గాయాలు

సంక్రాంతి పండుగ సందర్భంగా జరిగే జల్లికట్టు వేడుకలు చంద్రగిరిలో ఇంకా కొనసాగిస్తున్నారు. ఆదివారం చంద్రగిరి పట్టణంలో జల్లికట్టు వేడుకలు అత్యంత వైభవంగా నిర్వహించారు. పశువుల జోరుకు యువకులు బేజారు పడగా అనేక మంది యువకులకు గాయాలైయ్యాయి. చంద్రగిరిలో ఆదివారం జల్లికట్టు వేడుకలు నిర్వహించారు.






**తిరుపతి రూరల్, మేజర్‌న్యూస్:** తిరుపతి రూరల్ మండలం చిగురువాడ గ్రామ పంచాయతీలో నిధుల వినియోగంపై వచ్చిన ఆరోపణలపై దాఖలైన రిట్ పిటిషన్‌పై ఆంధ్రప్రదేశ్ హైకోర్టు కీలక ఆదేశాలు జారీ చేసింది. పిటిషనర్ ముచ్చెలి మోహన్ రామిరెడ్డి దాఖలు చేసిన పిటిషన్‌లో, పంచాయతీ నిధుల వినియోగంపై జారీ చేసిన షోకాజ్ నోటీసుల నేపథ్యంలో ప్రారంభమైన డిసిప్లినరీ చర్యలు తుది నిర్ణయానికి తీసుకురావడం ఆలస్యం అవుతున్నదని సవాలు చేశారు. పిటిషనర్ తరఫున అడ్వకేట్ పసపల సుధాకర్ రెడ్డి వాదనలు వినిపించారు.

మిగతా 4లో..

## చిగురువాడ గ్రామ పంచాయతీ
# నిధుల దుర్వినియోగం

8 వారాల్లో చర్యలు పూర్తి చేయాలని హైకోర్టు ఆదేశం



8లో..

## శ్రీకాళహస్తీశ్వరుడు
# మహాశివరాత్రి
## బ్రహ్మోత్సవాలు విజయవంతం..

ప్రశంసలతో కొనియాడిన మంత్రి ఆనం, తిరుపతి జిల్లా కలెక్టర్ వెంకటేశ్వర్, ఎస్పీ సుబ్బారాయుడు, ఎమ్మెల్యే బొజ్జల

# నేడు జిల్లా కలెక్టరేట్‌లో ప్రజా సమస్యల పరిష్కార వేదిక

జిల్లా, డివిజన్, మండల కేంద్రాలలో ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం నిర్వహణ
జిల్లా ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి
జిల్లా కలెక్టర్ డా ఎస్. వెంకటేశ్వర్

**తిరుపతి బ్యూరో, మేజర్‌న్యూస్**

నేడు జిల్లా కలెక్టరేట్‌లో ప్రజా సమస్యల పరిష్కార వేదిక కు ప్రజలు వినియోగించు కోవాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎస్. వెంకటేశ్వర్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు.



2లో

# వివాదాస్పద క్రైస్తవ స్థలాల రిజిస్ట్రేషన్ నిలిపివేయాలని సంఘ సభ్యుల విజ్ఞప్తి



**పుత్తూరు, మేజర్‌న్యూస్.** పుత్తూరు మండల పరిధిలోని సర్వే నెంబర్ 238/3 కు సంబంధించిన క్రైస్తవ స్థలాలు న్యాయస్థాన వివాదంలో ఉన్నందున, వాటిపై ఎటువంటి రిజిస్ట్రేషన్ జరగకుండా తగిన చర్యలు తీసుకోవాలని కోరుతూ సౌత్ ఆంధ్ర లూథరన్ చర్చ్ (ఎస్ ఏ ఎల్ సి) సంఘానికి చెందిన సభ్యులు పుత్తూరు సబ్ రిజిస్ట్రార్‌కు విన్నపం సమర్పించారు. ఈ విన్నపాన్ని భీమునిచెరువుకు చెందిన కె. ఏకాంబరం (యాకోబు), పచ్చికాపలం గ్రామానికి చెందిన డి. మోహన్, నింద్ర గ్రామానికి చెందిన బాబు, నందిమంగళం గ్రామానికి చెందిన పళని, బుచ్చినాయుడు కండ్రిగ గ్రామానికి చెందిన మైకెల్ సంయుక్తంగా అందజేశారు. విన్నపదారులు వివరించిన ప్రకారం, సౌత్ ఆంధ్ర లూథరన్ చర్చ్ 2000వ సంవత్సరం వరకు ఉమ్మడిగా కొనసాగి, అనంతరం రెండు వర్గాలుగా విడిపోయిందని తెలిపారు. ఈ నేపథ్యంలో 2012వ సంవత్సరంలో జరిగిన కొన్ని రిజిస్ట్రేషన్లను న్యాయస్థానం జారీ చేసిన నిషేధ ఉత్తర్వుల ఆధారంగా రద్దు చేసిన విషయాన్ని వారు గుర్తుచేశారు. న్యాయస్థాన నిషేధ ఉత్తర్వులు అమలులో ఉన్నప్పటికీ, అనంతర కాలంలో వివాదాస్పద భూములపై మళ్లీ రిజిస్ట్రేషన్ ప్రయత్నాలు జరుగుతున్నాయనే సమాచారం తమ దృష్టికి వచ్చిందని తెలిపారు. ఈ స్థలానికి సంబంధించి ఇరు వర్గాలకు కూడా చట్టబద్ధమైన హక్కులు లేవని, అధికారికంగా కూడా గతంలో స్పష్టం చేసినట్లు వారు పేర్కొన్నారు. అలాగే, జిల్లా కలెక్టర్ గతంలో జారీ చేసిన ఆదేశాల ప్రకారం క్రైస్తవ ఆస్తుల విక్రయం, కొనుగోళ్లపై నిషేధం ఉన్న విషయాన్ని కూడా విన్నపంలో ప్రస్తావించారు. ఈ పరిస్థితుల నేపథ్యంలో, వివాదంలో ఉన్న సర్వే నెంబర్ 238/3 కు సంబంధించిన స్థలాలపై ఎటువంటి రిజిస్ట్రేషన్ జరగకుండా తక్షణమే చర్యలు తీసుకోవాలని, భవిష్యత్తులో సమస్యలు తలెత్తకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని విన్నపదారులు అధికారులను కోరారు.

# వేద నారాయణ స్వామివారి ఆలయంలో శాస్త్రోక్తంగా మహా సంప్రోక్షణ

**తమిళనాడు నుండి కూడా విశేషంగా తరలివచ్చిన భక్తులు**



**సత్యవేడు, మేజర్‌న్యూస్:** నాగలాపురంలోని శ్రీ వేదనారాయణ స్వామివారి ఆలయంలో ఆదివారం రాజగోపురానికి మరియు ఆలయానికి శాస్త్రోక్తంగా మహా సంప్రోక్షణ కార్యక్రమాలు శాస్త్రక్తంగా నిర్వహించారు. ఈ పవిత్ర కార్యక్రమానికి తమిళనాడు రాష్ట్రం నుండి కూడా విశేష సంఖ్యలో భక్తులు తరలివచ్చి స్వామివారి కృపను పొందారు. ఇందులో భాగంగా ఆలయంలో ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఉదయం 11 గంటల నుండి మధ్యాహ్నం 12 గంటల వరకు విమాన రాజగోపుర సంప్రోక్షణ నిర్వహించారు. అనంతరం ఉదయం 11.30 గంటల నుండి మధ్యాహ్నం 12.30 గంటల వరకు గర్భాలయంలో మూలమూర్తులకు మహా సంప్రోక్షణాన్ని 62మంది రుత్వికులు ఆగమోక్తంగా నిర్వహించారు. మహా సంప్రోక్షణ అనంతరం భక్తులకు స్వామివారి దర్శనాన్ని కల్పించారు. కార్యక్రమం మొత్తం అత్యంత భక్తి శ్రద్ధల మధ్య వైభవంగా సాగింది. ఈ యావత్ కార్యక్రమాన్ని భక్తుల సౌకర్యార్థం తిరుమల తిరుపతి దేవస్థానం ఎస్వీబీసీ ద్వారా ప్రపంచవ్యాప్తంగా ప్రసారం చేసింది. ఈ కార్యక్రమంలో ఆలయ ప్రత్యేక అధికారి మరియు డిప్యూటీ ఈవో శ్రీ గోవిందరాజన్, ఎస్.ఈ.ఇంచార్జి శ్రీ నరసింహమూర్తి, చీఫ్ ఆడిట్ ఆఫీసర్ శ్రీ వెంకటేశ్వర్లు,డిప్యూటీ ఈఓ జనరల్ శ్రీ శివప్రసాద్,ఎస్టేట్ అధికారిణి శ్రీమతి సువర్ణమ్మ, ఆలయ సూపరింటెండెంట్ శ్రీధర్మయ్య ఇతర అధికారులు, విశేష సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

# అంకాల పరమేశ్వరిదేవి అమ్మవారి నూతన విగ్రహ ప్రతిష్ఠ కు హాజరైన నూకతోటి రాజేష్



**సత్యవేడు మేజర్ న్యూస్:** సత్యవేడు మండలం మదనంబేడు గ్రామంలో జరుగుచున్న శ్రీ అంకాల పరమేశ్వరిదేవి అమ్మవారి నూతన విగ్రహ ప్రతిష్ఠ మరియు మహాకుంభాభిషేక మహోత్సవానికి హాజరైన సత్యవేడు వైస్సార్సీపీపార్టీ సమన్వయకర్త నూకతోటి రాజేష్.స్థానిక గ్రామ పెద్దలు మరియు వైస్సార్సీపీ నాయకుల పిలుపు మేరకు మహా కుంభాభిషేకానికి హాజరై అమ్మవారి ఆశీస్సులు పొందడం జరిగింది. స్థానిక నాయకులు నూకతోటి రాజేష్ ని దేవాలయంలోకి ఆహ్వానించి ఆలయ మర్యాదలతో సన్మానించి అమ్మవారి తీర్థ ప్రసాదాలు అందించారు. ఈ కార్యక్రమంలో చూఎవీ. బాలాజిరెడ్డి,మదనంబేడు సర్పంచ్ వెంకటేష్, రాము, వీూ. రవి, పళనిఆచ్చారి ,వీూజ బాలయ్య,ఆనందయ్య స్థానిక నాయకులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.



# ముగిసిన స్కౌట్ అండ్ గైడ్స్ శిక్షణ

**తిరుపతి ఎడ్యుకేషన్ మేజర్ న్యూస్** జాతీయ సంస్కృత వర్సిటీలో గత వారం రోజులుగా జరిగిన స్కౌట్ అండ్ గైడ్స్ శిక్షణ ఆదివారం ముగిసింది. ముగింపు కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా డీన్ ప్రొఫెసర్ వెంకటరావు హాజరై స్కౌట్స్ అండ్ గైడ్స్ శిక్షణ విద్యార్థులకు ప్రధానమని, భవిష్యత్తులో భావిభారత పౌరులను తయారు చేయడానికి, క్రమశిక్షణకు ఈ శిక్షణ ఎంతో ఉపయోగపడుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో హెచ్ఎడీ ప్రొఫెసర్ రాధా గోవింద త్రిపాఠి, డీన్ ప్రొఫెసర్ దక్షిణమూర్తి శర్మ, డాక్టర్ ఎం దత్తాత్రేయ శర్మ, డా.పి.మాధవరావు, డా.అజయ్ కుమార్ స్కౌట్ అండ్ గైడ్స్ శిక్షకులు, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# నేడు జిల్లా కలెక్టరేట్ లో ప్రజా సమస్యల పరిష్కార వేదిక



**తిరుపతి బ్యూరో, మేజర్ న్యూస్:** నేడు జిల్లా కలెక్టరేట్ లో ప్రజా సమస్యల పరిష్కార వేదిక కు ప్రజలు వినియోగించుకోవాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎస్. వెంకటేశ్వర్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. అర్జీదారులు దాఖలు చేసిన తమ అర్జీలు ఇప్పటికీ పరిష్కారం కాకపోయినా, లేదా తమ ఫిర్యాదులకు సంబంధించిన సమాచారం తెలుసుకోవడానికి 1100 నంబర్‌కు కాల్ చేయవచ్చునన్నారు. అర్జీదారులు వారి యొక్క అర్జీలు నమోదు చేసుకోవడానికి (మీకోసం డాట్ ఏపీ డాట్ జివో వి డాట్ ఇన్) వెబ్సైట్ నందు వారి యొక్క అర్జీలు నమోదు చేసుకోవచ్చున్నారు. ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని తమ సమస్యలకు పరిష్కారం పొందాలని జిల్లా కలెక్టర్ విజ్ఞప్తి చేశారు.

## కోడిపందెం స్థావరంపై దాడి

**చిట్టమూరు మేజర్ న్యూస్** గుట్టు చప్పుడు కాకుండా కోడిపందాలు నిర్వహిస్తున్న స్థావరంపై చిట్టమూరు పోలీసులు దాడి చేశారు. ఎస్ఐ నాగరాజు తెలిపిన వివరాలు ప్రకారం చిట్టమూరు మండలం సింగనాలతూర్తు గ్రామ శివారులో ఆదివారం కోడిపందెం శిబిరంపై సిబ్బందితో దాడి చేసినట్లు ఎస్ఐ తెలిపారు. దాడిలో ఆరుగురిని అదుపులోకి తీసుకుని వారి వద్ద నుంచి 2వేల రెండు రూపాయల నగదు, మూడు పందెం కోళ్లను స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. ఆమేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ నాగరాజ్ తెలిపారు.

# రక్తదానం చేయండి ఆపదలో ఉన్న వారిని రక్షించండి.




**కోట, మేజర్ న్యూస్** కోట మండలం చెందోడు గ్రామంలోని ఎంవీ రావు ఫౌండేషన్ కార్యాలయంలో ఆదివారం రక్తదాన శిబిరం నిర్వహించారు. నెల్లూరు నోవా బ్లడ్ బ్యాంక్ ప్రతినిధులు టెక్నీషియన్లు రక్తదాతల నుంచి రక్తాన్ని సేకరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నెల్లూరు జిల్లా వ్యాప్తంగా ప్రస్తుతం రక్తం కొరత అధికంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో ఎం.వి.రావు. ఫౌండేషన్ వారు రక్తదాన శిబిరాలను విరివిగా ఏర్పాటు చేసి గ్రామీణ ప్రాంతాల్లో యువతను ప్రోత్సహించి రక్తదాతలుగా చేయడం వారి నుంచి రక్తాన్ని సేకరించడం అభినందనీయమన్నారు. అనంతరం రక్తదాతల నుంచి రక్తాన్ని సేకరించి వారికి ప్రశంసా పత్రాలు అందించారు. ఈ కార్యక్రమంలో ఎం.వి రావు ఫౌండేషన్ కార్యదర్శి ఎం విజయలక్ష్మి కార్యనిర్వాహక సభ్యులు ఎం వెంకట రవి కిరణ్, ఎం ధరణి రక్త దాతలు పాల్గొన్నారు.

## ఐక్యంగా ఉంటేనే సమస్యలు పరిష్కారం

**వాకాడు మేజర్ న్యూస్** అందరం కలసి కట్టుగా ఉంటేనే సమస్యలు పరిష్కారం అవుతాయని ఆటో వర్కర్స్ యూనియన్ నాయకులు పేర్కొన్నారు. ఆదివారం ముండలంలోని ఆటో కార్మికులు. సీఐటియు ఆధ్వర్యంలో ను నాతన కమిటీ ఏర్పాటుగా ఏర్పాటు కావడం జరిగింది. ఎస్సై నిఖిల్బాబు చేతుల మీదుగా స్థానిక అశోక్ స్తంబం కూడలి వద్ద ఆటో వర్కర్స్ యూనియన్ శిలాపలకంతోపాటు సీఐటియు జెండా ఆవిష్కరించారు. అనంతరం బ్యారేజ్ అతి ధిగృహంలో ఏర్పాటు చేసిన సమావేశంలో సీఐటియు జిల్లా అధ్యక్షుడు కె లక్ష్మయ్య, మండల అధ్యక్షుడు బివి రమణయ్యలు మాట్లాడుతూ రాష్ట్రంలో ఆటో కార్మికులకు తీవ్ర అన్యాయం జరుగుతుందన్నారు. అందుచేత అందరం ఐక్యంగా కలసి కట్టుగా పోరాటం చేసి తమ సమస్యలను పరిష్కరించుకుంటామని వారు కార్మికులకు సూసించారు. ఈ కార్యక్రమంలో ఆటో వర్కర్స్ యూనియన్ నాయకులు ఉమ్మడి ముత్యాలయ్య, టీ బ లచంద్రయ్య, కావలి మస్తాన్, టి అశోక్, వై నారాయణ, యు నాగరాజు . హరి.తదితరులు పాల్గొన్నారు.




# రోడ్డు భద్రతపై పోలీసుల అవగాహన కార్యక్రమం



**గూడూరు, మేజర్‌న్యూస్** గూడూరు రెండవ పట్టణ పోలీస్ స్టేషన్ పరిధిలోని తిలక్ నగర్ ప్రాంతంలో శాంతిభద్రతల పరిరక్షణతో పాటు రోడ్డు ప్రమాదాల నివారణ లక్ష్యంగా సీఐ శ్రీనివాస్ ఆధ్వర్యంలో రోడ్డు భద్రతా అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఆదివారం సాయంత్రం నిర్వహించిన కార్యక్రమంలో ప్రజల ప్రాణ భద్రతను దృష్టిలో ఉంచుకుని చేపట్టిన ఈ కార్యక్రమానికి విశేష స్పందన వచ్చింది. ఈ సందర్భంగా సీఐ శ్రీనివాస్, సిబ్బంది, కలిసి వాహనాల తనిఖీలు నిర్వహించారు. ముఖ్యంగా ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని గట్టిగా సూచించారు. వాహనాలను నడిపే ప్రతి వ్యక్తి దగ్గర డ్రైవింగ్ లైసెన్స్, రిజిస్ట్రేషన్ సర్టిఫికేట్ (ఆర్‌సి), ఇన్సూరెన్స్, పొల్యూషన్ అండర్ కంట్రోల్ సర్టిఫికేట్ (పీయూసీ) వంటి అవసరమైన పత్రాలు తప్పనిసరిగా ఉండాలని తెలిపారు. ట్రాఫిక్ నిబంధనలను ఉల్లంఘిస్తూ నడిపినవారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. సెకండ్ హ్యాండ్ వాహనాలు కొనుగోలు చేసే సమయంలో తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. చిన్న నిర్లక్ష్యం పెద్ద ప్రమాదాలకు దారితీయవచ్చని పేర్కొన్నారు. ముఖ్యంగా యువత హెల్మెట్ తప్పనిసరిగా ధరించి, వేగ పరిమితులను పాటిస్తూ వాహనాలు నడపాలని సూచించారు. డ్రైవింగ్ సమయంలో మొబైల్ ఫోన్ ఉపయోగించకూడదని, ట్రాఫిక్ సిగ్నల్స్‌ను గౌరవించాలని, మద్యం సేవించి వాహనం నడపడం పూర్తిగా నివారించాలని సూచించారు. ఈ అవగాహన కార్యక్రమం ద్వారా రోడ్డు ప్రమాదాలను తగ్గించవచ్చని, ప్రజలు స్వచ్ఛందంగా ట్రాఫిక్ నియమాలను పాటిస్తేనే సమాజంలో భద్రత సాధ్యమవుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సిఐ తో పాటు పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

## కస్తూర్బా గాంధీకి పిసి రాయలు నివాళి




**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్ న్యూస్:** గాంధీ రోడ్ లోని కస్తూర్బా గాంధీ కేంద్ర ట్రస్ట్ కార్యాలయంలో కస్తూర్బా గాంధీ వర్ధంతి ఆ ట్రస్ట్ చైర్మన్ డాక్టర్ పిసి రాయులు ఆధ్వర్యంలో ఆదివారం నిర్వహించారు. ఈ సందర్భంగా కస్తూర్భా గాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ట్రస్ట్ చైర్మన్ డాక్టర్ పిసి రాయులు మాట్లాడుతూ మహాత్మా గాంధీ సతీమణి కస్తూర్బా గాంధీ స్వాతంత్ర సమరయోధురాలని, ప్రజలు ఆమెను ప్రేమగా బా అని పిలుచుకుంటారన్నారు. దక్షిణాఫ్రికాలో గాంధీజీతో కలిసి వర్ణ వివక్షకు వ్యతిరేకంగా జరిగిన పోరాటాల్లోను, భారతదేశంలో క్విట్ ఇండియా వంటి ఉద్యమాల్లోనూ క్రియాశీలక పాత్ర పోషించారన్నారు. మహిళా సాధికారత, విద్య, శుభ్రత పట్ల ఆమె ఎంతో కృషి చేశారని తెలిపారు. ఈ కార్యక్రమంలో కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## ఘనంగా స్కౌట్స్ వ్యవస్థాపకుడు బేడన్ పావెల్ జన్మదినోత్సవం



**శ్రీకాళహస్తి, మేజర్ న్యూస్:** శ్రీకాళహస్తి స్కౌట్స్ అండ్ గైడ్స్ వ్యవస్థాపకుడు బేడన్ పావెల్ 100వ జన్మదినోత్సవాన్ని శ్రీకాళహస్తిలోని కాసా గార్డన్ డాక్టర్ బీఆర్ అంబేద్కర్ గురుకులంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యాలయ కమీషనర్ టి. రమేష్ బాబు బేడన్ పావెల్ చిత్ర పటం వద్ద ఘనంగా నివాళి అర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ బేడన్ పావెల్ ఆశయాలను ప్రతి ఒక్క స్కౌట్, గైడ్ నెరవేర్చాలని కోరారు. విద్యార్థులు సామాజిక సేవా కార్యక్రమాలలో చురుగ్గా పాల్గొనాలను కోరారు. అనంతరం పాఠశాల ఆవరణలో మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో జిల్లా శిక్షణాధికారిణి సావిత్రి, యూత్ చైర్మన్ ఎస్ కె అజారుద్దీన్, గైడ్ కెప్టెన్ కుసుమకుమారి, స్కౌట్ మాస్టర్లు విద్యాసాగర్, వెంకటేష్, సుబ్రహ్మణ్యం, స్కౌట్స్, గైడ్స్ పాల్గొన్నారు.

## ఆదర్శ వృద్ధాశ్రమంలో అల్పాహారం వితరణ



**ఏర్పేడు, మేజర్ న్యూస్:** ఏర్పేడు మండలం స్వేచ్ఛ ఫౌండేషన్ ఆధ్వర్యంలో కోట ఆదిలక్ష్మి ద్వితీయ వర్ధంతి కార్యక్రమం వికృతమాల గ్రామంలో శ్రీలక్ష్మి నరసింహ చారిటబుల్ ట్రస్ట్ ప్రాంగణంలో ఉన్న ఆదర్శ వృద్ధాశ్రమంలో ఆదివారం అల్పాహార వితరణ కార్యక్రమం నిర్వహించారు. స్వేచ్ఛ ఫౌండేషన్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో దివంగత శ్రీమతి ఇట్టి కోట ఆదిలక్ష్మి ద్వితీయ వర్ధంతిని పురస్కరించుకుని ఆశ్రమంలో వృద్ధుల కు, వికలాంగులకు స్వయంగా అల్పాహారాన్ని పంపిణీ చేశారు. ఈ సందర్భంగా స్వేచ్ఛ ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు వంశీ యాదవ్ మాట్లాడుతూ, సమాజంలో నిస్సహాయ స్థితిలో ఉన్న వృద్ధులను, వికలాంగులను ఆదుకోవడం ప్రతి ఒక్కరి బాధ్యత అని పేర్కొన్నారు. ఆదిలక్ష్మి జ్ఞాపకార్థం ఇటువంటి సేవా కార్యక్రమాలు నిర్వహించడం సంతోషంగా ఉందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ సభ్యులు, ఆశ్రమ నిర్వాహకులు, పలువురు గ్రామ ప్రముఖులు పాల్గొన్నారు.

## తెలుగుదేశం పార్టీ పార్లమెంట్ భవనానికి భూమిపూజ



**శ్రీకాళహస్తి, మేజర్ న్యూస్:** తెలుగుదేశం పార్టీ తిరుపతి జిల్లా పార్లమెంటు భవనంనకు ఆదివారం భూమి పూజ కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి తెలుగుదేశం పార్టీ ముఖ్య నాయకులు హాజరయ్యారు. తిరుపతి రూరల్ మండలం అవిలాలలో నూతనంగా నిర్మిస్తున్న తిరుపతి జిల్లా తెలుగుదేశం పార్టీ పార్లమెంటు భవనం నిర్మాణ భూమి పూజ కార్యక్రమానికి శ్రీకాళహస్తి నియోజకవర్గం మాజీ ఎమ్మెల్యే ఎస్సి వి నాయుడు ముఖ్య అతిథిగా విచ్చేశారు. భూమి పూజ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో గోగినేని భాస్కర్ నాయుడు తదితర నాయకులు పాల్గొన్నారు.



# టిడ్కో గృహ సమదాయంలో హ్యాపీ సండే



**గూడూరు, మేజర్‌న్యూస్** ప్రభుత్వ ఆదేశాల మేరకు గూడూరు పురపాలక సంఘం ఆధ్వర్యంలో గాంధీనగర్‌లోని టిట్కో గృహ సముదాయంలో హ్యాపీ సండే కార్యక్రమా న్ని నిర్వహించారు. పురపాలక సంఘం ఆద్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్ర మంలో ఆనందం-సందడి మరియు సంతోషం-ఆరోగ్యం అనే నినాదంతో నిర్వహించారు. వివిధ ప్రభుత్వ ప్రైవేట్ సంస్థల లోవారం పొడవునా ఒత్తిడి ఒడిదుడుకు లతో పనిచేస్తూ అలసిపోయిన మనకు ఆదివారం భాదలు బరువులు కష్టాన్ని మరచిపోయి అందరం మన చుట్టూ ఉన్న మిత్రులు బంధువులు, స్నేహితులు, పిల్లలతో ఆనందంగా ఆహ్లాదంగా గడపాలనే మంచి ఉద్దేశ్యంతో ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ఈ హ్యాపీ సండే కార్యక్రమం నిర్వహిస్తున్నారు. ఇందులో భాగముగా లబ్ధిదారుల యొక్క శరీరక మానసిక ఉల్లాసం పెంపొందించడం కోసం పాటలు, డాన్స్ లు మ్యూజికల్ చైర్స్, స్పూన్ అండ్ లెమన్ మొదలైన పోటీలు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మునిసిపల్ రెవిన్యూ ఇన్స్పెక్టర్ మురళి సానిటరీ మేస్త్రిలు జానకి రామయ్య, సానిటరీ ఇన్స్పెక్టర్ దీన రాజు, వెంకటయ్య, కాంగ్రెస్ రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు రమాదేవి నాయుడు టిడ్కో సిబ్బంది రమణయ్య, సతీష్ పెద్ద సంఖ్యలో టిడ్కో లబ్ధిదారులు వయసుతో సంబంధం లేకుండా వివిధ కల్చరల్ ఈవెంట్స్ లో పాల్గొని కార్యక్రమాన్ని జయప్రదం చేశారు.

## ఉయ్యాలవాడ నరసింహారెడ్డి 179వ వర్ధంతి



**చిల్లకూరు, గూడూరు,మేజర్‌న్యూస్:** భారతదేశ స్వేచ్ఛ స్వాతంత్రాల కోసం బ్రిటిష్ వారి మీద తిరుగుబాటు చేసి వారి దురాగతాలను అడ్డుకున్న ప్రధమ స్వాతంత్ర సమరయోధు డు ఉయ్యాలవాడ నరసింహారెడ్డి గారి 179 వర్ధంతి కార్యక్రమాన్ని పాలిచర్ల వారి పాలెం ఉన్నత పాఠశాలలో ఘనంగా నిర్వహించా రు. విద్యాంజలి 2.0 లో భాగంగా సమా జంలోని దాతలను పాఠశాల అభివృద్ధిలో భాగస్వామ్యం చేసే లక్ష్యంతో ఇటువంటి మంచి కార్యక్రమాలు నిర్వహించడం అభినందనీ యమని ఎస్.ఎం.సి చైర్మన్ షకీలా పేర్కొన్నారు .సింహపురి రెడ్డి సంక్షేమ సంఘం ప్రతినిధి దేశి రెడ్డి ప్రజేంద్ర రెడ్డి మాట్లాడుతూ... బ్రిటిష్ వారి దురాగతాలను ఎదుర్కొంటూ,భారతీయుల స్వేచ్ఛ స్వతంత్రాల కోసం విరోచితంగా పోరాడిన యోధుదని నరసింహారెడ్డి జీవిత చరిత్ర వివరించారు. పదో తరగతిలో అత్యుత్తమ ప్రతిభ చూపిన జి గౌతమ్,కుందన్ రోహంత్, ఎన్ శ్రీతరుణి,మధుప్రియ, పి యశ్విత లకు మెడల్స్,బహుమతులను అందజేయడం జరిగింది. మొదట ఉయ్యాలవాడ నరసింహారెడ్డి చిత్రపటానికి పూలమాలతో ఘన నివాళులు అర్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో గణిత ఉపాధ్యాయులు ఎన్. శ్రీనివాసులు, పాంశాల అభివృద్ధిలో సహకరించిన దాత వెలగపూడి సుబ్రహ్మణ్యం నాయుడు పాల్గొన్నారు.

## పేద విద్యార్థినికి ఆర్దిక సాయం అందజేత



**చిట్టమూరు మేజర్ న్యూస్** చిట్టమూరు మండ లం కొత్తగుంట టిఎంఆర్ కళాశాలలో సీనియర్ ఇంటర్ చదువుతున్న విద్యార్థిని వెంకటలక్ష్మికి 5వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని అందజే శారు. పేద విద్యార్థుల ఆర్థిక అవసరాలకు గత 20 సంవత్సరాలుగా టిఎంఆర్ ప్రిన్సిపల్ షేక్ రహంతుల్లా దాతలు ద్వారా సేకరించిన మొత్తాన్ని పంపిణీ చేస్తున్న కార్యక్రమంలో భాగంగా ఆదివారం వెంకటలక్ష్మికి అందజేశా రు. మండలంలోని బయ్యవారి కండ్రిగ గ్రామానికి చెందిన దాత బెజవాడ అశోక్ సహకారంతో టిఎంఆర్ కరస్పాండెంట్ డాక్టర్ మనోహర్ రెడ్డి చేతుల మీదుగా పంపిణీ చేసినట్లు ఒక ప్రకటనలో తెలిపారు.

## జిల్లా పార్టీ కార్యాలయానికి భూమి పూజ



**గూడూరు, మేజర్‌న్యూస్** తెలుగు దేశం పార్టీ తిరుపతి జిల్లా పార్టీ కార్యాలయ నిర్మాణానికి జరిగిన భూమి పూజ కార్యక్రమంలో ఎంఎ ల్ఏ డాక్టర్ పాశిం సునీల్‌కుమార్ పాల్గొన్నారు. ఆదివారం ఉదయం అవిలాల గ్రామంలో పార్టీ కార్యాల య నిర్మాణం చేపట్టారు. అందులో భాగంగా జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు, యువదళ పతి నారా లోకేష్ ఆదే శాల మేరకు పార్లమెంట్ నూతన పార్టీ కార్యా లయం ఏర్పాటు కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షురాలు పనబాక లక్ష్మి, జోనల్ కో ఆర్డినేటర్, శ్రీకాళహస్తి, సూళ్లూరుపేట శాసనసభ్యులు పార్లమెంట్ అధికార ప్రతినిధి అబ్దుల్‌రహీం, లైవ్‌స్టాక్ డైరెక్టర్ లీలావతి పెద్ద సంఖ్యలో నాయకులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.



## అడవికి నిప్పు పెట్టిన ఆకతాయిలు..

**బైరెడ్డిపల్లి, మేజర్‌న్యూస్:** మండలంలోని ధర్మపురి కొలమాసనపల్లి, నెల్లిపట్ల, సాకేవూరు గ్రామాలకు సరిహద్దున ఉన్న అటవీ ప్రాంతానికి శనివారం రాత్రి గుర్తు తెలియని దుండగలు నిప్పు పెట్టారు. పెద్ద మొత్తంలో మంటలు చెలరేగడంతో చప్పిడపల్లి,చంద్రమాకుల గడ్డ పంచాయితీలకు చెందిన ప్రజలు పారెస్టు గార్డ్ ప్రేమలత కలిసి మంటలను అదుపు చేశారు. రాత్రి 10 .00 గంటలు గడుసున్నా సరే మంటలను పూర్తి స్థాయిలో అదుపులోనికి వచ్చేవరకు మహిళ గార్డ్ అక్కడే ఉండి సేవలు చేయడాన్ని మండల ప్రజలు అభినందించారు.ఈ కార్యక్రమశీలోమహిళా గార్డ్ ప్రేమలత చుట్టు ప్రక్క గ్రామస్తులు పలని,మురళీ,చరణ్,వేలు, తేజేష్, కిరణ్, విష్ణు, దేవి, మని, మార్ కొండ, దేవేంద్ర, కుమార్ పాల్గొన్నారు.

## నేటినుండి కడపనత్తం నలగుండ్రాయ స్వామి బ్రహ్మోత్సవాలు

**బైరెడ్డిపల్లి, మేజర్‌న్యూస్ :** మండలం లోని కడపనత్తంలో వెలసిన నలగుండ్రాయ స్వామి బ్రహ్మోత్సవాలు ఈ నెల 23 నుండి మార్చి 8వరకు నిర్వహిస్తున్నట్లు అందులో భాగంగా మార్చి 2 వ తేదీ సోమవారం పగలు రథోత్సవం, 4 వతేది బుధవారం రాత్రి పుష్ప పల్లకి సేవ రంగరంగ వైభవంగా జరుగునని కావున భక్తులు పాల్గొని స్వామివారి కృప పొందాలని ఆలయ ధర్మకర్త యస్ మురళీస్వామి ఒక ప్రకటనలో తెలిపారు.

## నిరుపేద అంత్యక్రియలకు ఆర్థిక సాయం

**గూడూరు, మేజర్‌న్యూస్** చిల్లకూరు దళితవాడలో మృతి చెందిన కటకం లక్ష్మమ్మ అనే వృద్దురాలు మృతి చెందగా అంత్యక్రియల కోసం తెలుగుదేశం నాయకులు నానాజి ఆర్దిక సాయం చేశారు. పేద కుటుంబం అవడంతో తన దృష్టికి రావడంతో పెంచలకోన శ్రీ లక్ష్మీనరసింహస్వామి దేవస్థానం మాజీ చైర్మన్ తానంకి నానాజీ దాతృత్వంతో మృతురాలి అంత్యక్రియల నిమిత్తం సాయం అందచేశారు. మాజీ సర్పంచి రామ్మూర్తి, స్థానిక నాయకులు గెద్ది మధు, కొట్టు రాదయ్యల ద్వారా 3 వేల రూపాయలను ఆమె కుటుంబ సభ్యులకు అందజేశారు.



# క్రీడాభివృద్ధికి ప్రభుత్వాలు కృషి

**క్రీడలను ప్రోత్సహించేలా మెరుగైన మౌలిక వసతులు**

**రాష్ట్రస్థాయి శాప్ చెస్ ముగింపు సభలో జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎస్.వెంకటేశ్వర్**



**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** క్రీడాభివృద్ధికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కృషి అభినందనీయమని, చిన్నతనం నుంచి విద్యార్థులు క్రీడల పట్ల ఆసక్తి చూపుతూ క్రీడల్లో పాల్గొని ఉన్నత స్థాయికి చేరుకోవాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎస్ వెంకటేశ్వర్ ఆకాంక్షించారు. ఏపీ క్రీడా ప్రాధికారిక సంస్థ ఆధ్వర్యంలో శ్రీశ్రీనివాస స్పోర్ట్స్ కాంప్లెక్స్ వేదికగా రెండురోజులు పాటు నిర్వహించిన రాష్ట్రస్థాయి శాప్ చెస్ లీగ్ పోటీలు ఆదివారం ముగిశాయి. ముగింపు కార్యక్రమానికి ముఖ్య అతిథిలుగా టిటిడి పాలకమండలి సభ్యులు భాను ప్రకాష్ రెడ్డి, యాదవ కార్పొరేషన్ చైర్మన్ నరసింహ యాదవ్ పాల్గొని జిల్లా కలెక్టర్ తో కలిసి విజేతలకు సర్టిఫికెట్లు మెడల్స్ ప్రధానం చేశారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు విద్యుతో పాటు క్రీడలను క్రీడాకారులను ప్రోత్సహిస్తున్నాయని తెలిపారు. శ్రీనివాసస్పోర్ట్స్ కాంప్లెక్స్‌లో బాస్కెట్ బాల్, బాడ్మింటన్, రైఫిల్ షూటింగ్ కోసం గతంలో కంటే నేడు శాప్ ద్వారా మెరుగైన వసతులు కల్పిస్తున్నారన్నారు. జిల్లాస్థాయిలో నిర్వహించిన చెస్ పోటీలలో గెలుపొందిన వారికి రాష్ట్రస్థాయి చెస్ పోటీలు తిరుపతిలో నిర్వహించడం జరుగుతుందన్నారు. జిల్లా వ్యాప్తంగా క్రీడలకు మరింత మెరుగ్గా మౌలిక సదుపాయాలు కల్పించాల్సిన అవసరం ఉందని, ఆ దిశగా చర్యలు తీసుకుంటున్నామన్నారు. ఆటలు విద్యార్థులలో పోటీ తత్వంతో పాటు వారిలో మానసిక ఉల్లాసం, శారీరక దృఢత్వాన్ని పెంపొందించడానికి తోడ్పాటును అందిస్తుందన్నారు. విద్యార్థులు క్రీడలపట్ల లక్ష్యాలను నిర్దేశించుకుని వాటిని సాధించడానికి కృషి చేయాలన్నారు. ప్రపంచ వ్యాప్తంగా అతితక్కువ జనాభా ఉన్న దేశాలలో ఎక్కువ శాతం ఒలింపిక్స్ విజేతలుగా నిలుస్తున్నారని, దాదాపు 150 కోట్ల జనాభా ఉన్న భారతందేశం నుండి మరిన్ని పథకాలు సాధించాల్సిన అవసరం ఉందన్నారు. ఈశాన్య రాష్ట్రాలలో విలువిద్య క్రీడాకారులు, తమిళనాడు నుండి చెస్ క్రీడాకారులతో పాటు మన తెలుగు రాష్ట్రాల నుండి పి.వి.సింధు, సైనా నెహ్వాల్ లాంటి క్రీడాకారులు పథకాలు సాధించారన్నారు. తల్లిదండ్రులు క్రీడల పట్ల ఆసక్తి ఉన్న విద్యార్థులను ప్రోత్సహించాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా క్రీడా ప్రాధికార సంస్థ ఆఫీసర్ ఎన్.శశిధర్, సిబ్బంది, జిల్లా స్కూల్ గేమ్స్ సభ్యులు, జిల్లా క్రీడా ప్రాధికారసంస్థ సభ్యులు, క్రీడాకారులు తల్లిదండ్రులు పాల్గొన్నారు.



# ఫోన్ చేసి...విద్యార్థులను మేల్కొల్పి...!



**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** హలో మేడం.. నేను మీ అమ్మాయి చదివే కళాశాల ప్రిన్సిపల్ మాట్లాడుతున్నా మేడమ్... అమ్మాయి నిద్రలేచిందా... అండీ.. అంటూ ఉదయం 4గంటలకే వేకప్ కాల్స్ పేరుతో ఇంటర్ విద్యార్థుల తల్లిదండ్రులకు ఫోన్కాల్స్ వస్తున్నాయి. పరీక్షల సమయం ఆసన్నం కావడంతో జిల్లాలోని పేరొందిన కార్పొరేట్ కళాశాల యాజమాన్యాలు ఎలాగైనా ఇంటర్లో శతశాతం ఫలితాలు సాధించాలనే తపనతో సరికొత్త వ్యూహానికి శ్రీకారం చుట్టారు. వేకప్ కాల్స్ పేరుతో విద్యార్థుల తల్లిదండ్రులకు ఫోన్లు చేసి విద్యార్థిని నిద్రలేపండి.. ఫలానా సబ్జెక్టు రివిజన్ చేయమని చెప్పండి. మీరు కాసేపు విద్యార్థి వద్ద కూర్చొని సాధన చేయించండి అంటూ కాల్స్ చేస్తున్నారు. దీంతో విద్యార్థి తల్లిదండ్రులు తమ పిల్లలను నిద్రలేపి అధ్యాపకుల సూచనలు పాటిస్తూ అప్రమత్తం చేస్తున్నారు. ప్రైవేటు యాజమాన్యాలు ఇలా 20మంది విద్యార్థులకు ఒక అధ్యాపకునికి బాధ్యతలు అప్పగిస్తున్నట్లు సమాచారం.

## చిగురువాడ గ్రామ పంచాయతీ

# నిధుల దుర్వినియోగం




(మొదటిపేజీ తరువాయి)

జిల్లా పంచాయతీ అధికారి ఆర్‌ఓసి నెం.38/2025-ఏ8 ద్వారా 31-07-2025 న జారీ చేసిన షోకాజ్ నోటీసులో, గ్రామ పంచాయతీ ఖాతాల పరిశీలనలో మొత్తం రూ.2,74,23,789 వ్యయం చూపబడినట్లు తెలిపారు. ఇందులోరూ.3,08,282 మొత్తాన్ని తిరిగి జమ చేసినట్లు నమోదు కాగా, రూ.46,90,811 అనుమానాస్పద ఖర్చులు ఉన్నట్లు ఆడిట్ అభ్యంతరాలు వెల్లడించాయి. అదనంగా పనులు, చెల్లింపులు, రికార్డుల వ్యత్యాసాల కారణంగా రూ.12,68,731 వరకు మరిన్ని అక్రమాలపై అభ్యంతరాలు నమోదయ్యాయి. ప్రారంభ ఆడిట్ పరిశీలనలో మొత్తం సుమారు రూ.2,74,55,696 వరకు నిధుల అక్రమ వినియోగం జరిగి ఉండొచ్చని షోకాజ్ నోటీసులో స్పష్టంగా తెలిపారు. పనులు పూర్తిగా అమలు కాకముందే బిల్లులు డ్రా చేయడం, అవసరమైన అనుమతులు లేకుండా నిధుల ఉపసంహరణలు జరగడం,ఓచర్లు, మెజర్‌మెంట్ బుక్స్‌లో వ్యత్యాసాలు ఉండటం ప్రధాన ఆరోపణలుగా నమోదయ్యాయి. సర్పంచ్, పంచాయతీ సెక్రటరీ వివరణలు సమర్పించినట్లు అధికారుల నివేదికల ద్వారా కోర్టుకు తెలియజేయబడింది. అయితే ఆడిట్ అభ్యంతరాలపై ఇంకా పరిపాలనాస్థాయిలో పరిశీలన కొనసాగుతున్నట్లు ప్రభుత్వ నివేదికలు వెల్లడించాయి. గ్రామపంచాయతీ నిధుల ఉపసంహరణలు చట్టబద్ధంగా జరిగేలా ఉన్నతాధికారుల పర్యవేక్షణలో చర్యలు తీసుకుంటున్నట్లు కోర్టుకు వివరించారు. హైకోర్టు ఈ పరిస్థితులను పరిగణనలోకి తీసుకుని, జిల్లా పంచాయతీ అధికారి, డివిజనల్ పంచాయతీ అధికారిలకు స్పష్టమైన ఆదేశాలుజారీ చేసింది. ప్రతివాది సర్పంచ్‌పై ప్రారంభించిన డిసిప్లినరీ ప్రొసీడింగ్స్‌ను ఆంధ్ర ప్రదేశ్ పంచాయతీరాజ్ చట్టం, సహజ న్యాయ సూత్రాల ప్రకారం త్వరితగతిన పూర్తిచేయాలని, ఆర్డర్ కాపీ అందిన తేదీ నుండి సాధారణంగా 8వారాల్లో విచారణను ముగించాలని న్యాయస్థానం పేర్కొంది. నిధుల దుర్వినియోగం నిర్ధారించినప్పుడు సంబంధిత ప్రజాప్రతి నిధులు, అధికారులపై కఠిన చర్యలు తప్పవని న్యాయ నిపుణులు సూచిస్తున్నారు. ఆంధ్రప్రదేశ్ పంచాయతీరాజ్ చట్టం ప్రకారం, అక్రమాలు రుజువైతే సర్పంచ్ పదవి రద్దు, సస్పెన్షన్,నిధుల రికవరీ, వ్యక్తిగత ఆస్తులపై సీజ్, పరిస్థితుల తీవ్రత బట్టి క్రిమినల్ కేసులు,అరెస్ట్, జైలు శిక్ష వరకు తీసుకురావచ్చు.హైకోర్టు విధించిన 8వారాల గడువును దృష్టిలో ఉంచుకుని, చిగురు వాడ కేసు స్థానిక సంస్థలకు హెచ్చరికగా మారి, ప్రజా ధనాన్ని దుర్వినియోగం చేసే వారిలో స్పష్టమైన భయం కలిగించే పరిణామంగా మారిందని అధికారులు అంటున్నారు.

# నాగరత్నమ్మకు డాక్టరేట్ ప్రదానం



**పలమనేరు, మేజర్‌న్యూస్:** పలమనేరు ప్రభుత్వ జూనియర్ కళాశాలలో తెలుగు అధ్యాపకులుగా పనిచేస్తున్న ఎన్.నాగరత్నమ్మకు కుప్పం ద్రావిడ విశ్వవిద్యాలయం పీహెచ్.డీ డాక్టరేట్ ప్రదానం చేసింది. తెలుగు విభాగం ఆచార్యులు బూదాటి వేంకటేశ్వర్లు పర్యవేక్షణలో పద్మశ్రీ అవార్డు గ్రహీత ఆశావాది ప్రకాశరావుగారి రచనలపై డాక్టర్ ఆశావాది ప్రకాశరావు సాహితీ వరివస్య"అనే అంశంపై పార్ట్ టైంలో పరిశోధన చేశారు. ఈ పరిశోధన పూర్తి చేసి సిద్ధాంత గ్రంథాన్ని సమర్పించినందుకుగాను ఆమెకు డాక్టరేట్ ప్రదానం చేసినట్లు విశ్వవిద్యాలయం కంట్రోలర్ ఆఫ్ ఎగ్జామినేషన్స్ ఒక ప్రకటనలో తెలిపారు.

# అభివృద్ధిని చేతల్లో చేసి చూపిస్తున్నాం : ఇన్‌చార్జ్ మంత్రి



**చిత్తూరు ప్రతినిధి, మేజర్‌న్యూస్:** రాష్ట్రంలోని కూటమి ప్రభుత్వం అభివృద్ధిని చేతల్లో చూపిస్తోందని జిల్లా ఇన్చార్జి మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి చెప్పారు. ఆదివారం చిత్తూరు 40వ వార్డు రాజీవ్ నగర్ కాలనీలో రూ.9.55 లక్షలతో నిర్మించిన సిమెంట్ రోడ్డును మంత్రి, చిత్తూరు ఎమ్మెల్యే గురజాల జగన్ మోహన్ ప్రారంభించారు. గడిచిన 20 నెలల్లో చిత్తూరు నియోజకవర్గం శరవేగంగా అభివృద్ధి సాధిస్తుందన్నారు. ఎమ్మెల్యే గురజాల జగన్ మోహన్ ఆధ్వర్యంలో చిత్తూరు అన్ని విధాల అభివృద్ధి సాధిస్తుందని, కూటమి ప్రభుత్వం సారధ్యంలో మరిన్ని అభివృద్ధి కార్యక్రమాలు జరుగుతాయన్నారు. ఈ కార్యక్రమంలో మేయర్ ఎస్.అముద, చుడా చైర్ పర్సన్ కఠారి హేమలత, జిల్లా తెదేపా అధ్యక్షుడు షణ్ముగం రెడ్డి, డిప్యూటీ మేయర్ రాజేష్ కుమార్ రెడ్డి, మాజీ ఎమ్మెల్సీ బీఎన్ రాజసింహులు, మాజీ టౌన్ బ్యాంక్ ఛైర్మన్ షణ్ముగం, స్థానిక క్లస్టర్, డివిజన్ ఇన్చార్జులు, నగర తెదేపా కమిటీ, అనుబంధ కమిటీల సభ్యులు, తెదేపా, కూటమి నాయకులు పాల్గొన్నారు.

# మండలంలో పలు అభివృద్ధి కార్యక్రమాలలో పాల్గొన్న ఎమ్మెల్యే





**బైరెడ్డిపల్లి, మేజర్‌న్యూస్:** మండలలోని ఎంపీడీఓ కార్యాలయ ఆవరణలో ఆదివారం పలమనేరు ఎమ్మెల్యే అమరనాథ రెడ్డి ఈ -సైకిళ్ళ, బ్యాంకులింకేజీ రుణాల పంపిణి, స్వచ్ఛ రథాన్ని ప్రారంభించడానికి ఇక్కడికి విచ్చేసారు. మహిళలు ఆయనకు మంగళ హారతులతో ఘనంగా స్వాగతంపలికారు. ఈ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ మహిళల అభివృద్ధికి కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు అందులో భాగంగానే మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, ఏడాదికి మూడు గ్యాస్ సిలిండర్లు అందిస్తున్నామన్నారు. దాంతోపాటు ప్రతి మహిళ ఓ పారిశ్రామికవేత్తగా ఎదగాలన్న లక్ష్యంతో విరివిగా రుణాలు సైతం అందిస్తున్నామన్నారు. కాబట్టి మహిళలు సామాజిక ఆర్థిక రాజకీయ రంగాలలో పురుషులకు ధీటుగా రాణించాలని ఆయన సూచించారు. అప్పుడే రాష్ట్ర అభివృద్ధి సాధ్యమవుతుందన్నారు. అదేవిధంగా రాష్ట్రంలో ఏ ప్రభుత్వమైనా స్థిరంగా ఎక్కువకాలం కొనసాగితేనే అభివృద్ధి, సంక్షేమం పరుగులు పెడతాయని అన్నారు. అనంతరం స్వయంసహాయక గ్రూపు సభ్యులకు రూ.112.50కోట్ల బ్యాంక్‌లింకేజి, శ్రీనిధి చెక్కులను అందజేశారు. అదేవిధంగా వందమంది లబ్ధిదారులకు ఈ-సైకిళ్లను పంపిణీ చేశారు. అనంతరం స్వచ్ఛరథాన్ని ఆయన జెండా ఊపి ప్రారంభించారు. స్వచ్ఛ రథం యొక్క ఉపయోగా లను ఆయన తెలియజేశారు. మరోవైపు మసీదు అభివృద్ధికి రూ.30 లక్షలు మంజూరు చేయించినందుకు మండల మైనారిటీ సోదరులు ఎమ్మెల్యేను ఘనంగా సన్మానించి ధన్యవాదములు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పలమనేరు మార్కెట్ కమిటీ చైర్మన్ రాజన్న, తహసీల్దార్ ప్రసన్నకుమార్, ఎంపీడిఓ ఉపేంద్ర, కూటమి నాయకులు కిషోర్ గౌడ, సుబ్రహ్మణ్యం శెట్టి, నాగరాజు, దిలీప్, భువన చంద్ర గౌడ్, చంద్రా రెడ్డి, అంబరీష్, పళని, అరుణ్ తదితరులున్నారు.



# విజయోస్తూ.. బాలకా...!

(మొదటిపేజీ తరువాయి)

**నేడు ఫస్ట్ ఇయర్ పబ్లిక్ పరీక్షలు ప్రారంభం...** ఈ ఏడాది నూతన సిలబస్ ఇంటర్ ఫస్ట్ ఇయర్ విద్యార్థులు పబ్లిక్ పరీక్షలకు హాజరుకానున్నారు. ఇంటర్మీడియట్ విద్యా మండలి 2025-26 సంవత్సరానికి ఫస్ట్ ఇయర్ విద్యార్థులకు ఎన్సీఈఆర్టీ విధానంలో నూతన సిలబస్ ను ప్రవేశపెట్టింది. ఈ నేపథ్యంలో ప్రశ్నాపత్రాల రూప కల్పనలోనూ ప్రశ్నల సరళిలోనూ మార్పులు తీసు కొచ్చిం ది. ఈ నేపథ్యంలో పశ్నాపత్రం ఎలా వస్తుందోనని విద్యా ర్థులు, తల్లిదండ్రులలో ఆందళన నెలకొంది. ఫస్ట్ ఇయర్ విద్యార్థులకు తొలిరోజు సోమవారం అప్షనల్ లాంగ్వేజ్ పరీక్ష జరగనుంది. జిల్లా వ్యాప్తంగా ఫస్ట్ ఇయర్ పరీక్షల కు 30,319 మంది విద్యార్థులు హాజరుకానున్నారు.

**తల్లిదండ్రులు అప్రమత్తం కావాలి...** విద్యార్థులు పరీక్షా కేంద్రాలకు గంట ముందే చేరుకోవాలని, నిమిషం ఆలస్యమైనా పరీక్షకు అనుమతి ఉండదని ఇప్పటికే అధికారులు హెచ్చరించారు. హాల్ టికెట్లలోని క్యూఆర్కోడ్ ద్వారా పరీక్షా కేంద్రాలను సులువుగా గుర్తించి సమయా నికి చేరుకోవాలని సూచించారు. ట్రాఫిక్ సమస్యలు ఎదురుకాకుండా తల్లిదండ్రులు అప్రమత్తమై విద్యార్థులను పరీక్ష కేంద్రాలకు గంట ముందే చేరుకునేలా చూడాల్సి ఉంటుంది. దూర ప్రాంతాల నుంచి పరీక్షా కేంద్రాలకు చేరుకునే విద్యార్థులు త్వరగా పరీక్షా కేంద్రా లకు ఉదయం 8గంటల లోపు చేరుకోవాల్సి ఉంటుంది.

**రేపు సెకండ్ ఇయర్ పరీక్షలు...** ఇంటర్ పబ్లిక్ పరీక్షలలో భాగం గా మంగళవారం సెకండ్ ఇయర్ విద్యార్థులకు పరీక్ష లు ప్రారంభం కానున్నాయి. వచ్చేనెల 23 వరకు జరగనున్న పరీక్షలకు జిల్లా వ్యాప్తంగా 30,696 మంది విద్యార్థులు హాజరుకానున్నారు.

## సర్వం సిద్ధం



ఇంటర్ పరీక్షలకు సర్వం సిద్ధం చేశాం. పరీక్షా కేంద్రాలలో విద్యార్థులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా అన్ని ఏర్పాటు పక్కాచేశాం. ఎటు వంటి ఎలక్ట్రానిక్ వస్తువులు పరీక్షా కేంద్రాలలోనికి అనుమతి ఉండదు. హాల్ టికెట్లు ఇప్పటి వరకు అందని వారు వెబ్సైట్ నుంచి నేరుగా డౌన్లోడ్ చేసుకుని పరీక్షా కేంద్రానికి చేరుకోవాలి. పరీక్షా కేంద్రాల వద్ద తాగునీరు, నిరంతర విద్యుత్ సరఫరా, మెడికల్ క్యాంపులు వంటి మౌళిక సదుపాయాలు ఏర్పాటు చేశాం. పరీక్ష జరుగుతున్న సమయంలో జిల్లాలోని అన్ని సెంటర్లవద్ద 144సెక్షన్ అమలులో ఉంటుంది.

**జి.రాజశేఖర్ రెడ్డి, ఆర్ఐఓ**

ఇందుకోసం 84 పరీక్షా కేంద్రాలలో పకడ్బందీగా అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు అధికారులు వెల్లండించారు.

**నిఘా నీడలో పరీక్షా కేంద్రాలు...** ఇంటర్ పరీక్షల నిర్వహణలో ఎటువంటి లోటుపాట్లకు తావులేకుండా పకడ్బందీగా పరీక్షలు నిర్వహించేందుకు అధికారులు చర్యలు చేపట్టారు. ఇందులో భాగంగా పరీక్షా కేంద్రంలోని ప్రతి గదిలోనూ సీసీ కెమెరాలను ఏర్పాటు చేశారు. ప్రతి సీసీ కెమెరాను అధికారులు లైవ్ స్ట్రీమ్ ద్వారా టీవీలో ప్రత్యక్షం గా పరిశీలించేందుకు ప్రత్యేక ఏర్పాట్లు చేశా రు. అన్ని పరీక్షా కేంద్రాల లైవ్ స్ట్రీమ్ కనెక్టివిటీని జిల్లా ప్రాం తీయ పర్యవేక్షణాధికారి కార్యాలయానికి అను సంధానం చేశారు. ప్రతి పరీక్షా కేంద్రాన్ని ఫ్లైయింగ్, సిటింగ్ స్క్వాడ్లతో పాటు జిల్లా స్థాయి అధికారులు నిరంతరం పర్యవేక్షించనున్నారు. మాల్ ప్రాక్టీస్, మాస్ కాపీయింగ్కు అవకాశం లేకుండా అన్ని ఏర్పాట్లు పక్కాగా చేసినట్లు అధికారులు తెలియజేశారు.



CENTRE No: "19103-A" and "19103-B"
S.V.JUNIOR COLLEGE , T.T.DEVASTHANAMS
NEAR SANSKRIT VIDYAPEETH , TIRUPATI

| S.No | DAY | DATE | SUBJECT | YEAR | ANSWER BOOKLET PAGES |
|---|---|---|---|---|---|
| 1 | 01 | 23-02-2026 MONDAY | TELUGU , SANSKRIT, HINDI , URDU , | I YEAR | 24 |
| 2 | 02 | 24-02-2026 TUESDAY | TELUGU , SANSKRIT, HINDI , URDU | II YEAR | 24 |
| 3 | 03 | 25-02-2026 WEDNESDAY | ENGLISH | I YEAR | 24 |
| 4 | 04 | 26-02-2026 THURSDAY | ENGLISH | II YEAR | 24 |
| 5 | 05 | 27-02-2026 FRIDAY | HISTORY<br>BOTANY, HISTYORY ( BACKLOG) | I YEAR | 32<br>24 |
| 6 | 06 | 28-02-2026 SATURDAY | BOTANY, HISTYORY | II YEAR | 24 |
| 7 | 07 | 02-03-2026 MONDAY | MATHS<br>MATHS ( BACKLOG) | I YEAR | 24 |
| 8 | 08 | 04-03-2026 WEDNESDAY | MATHS IIA , CIVICS | II YEAR | 24 |
| 9 | 09 | 05-03-2026 THURSDAY | BIOLOGY<br>MATHS-IB, ZOOLOGY ( BACKLOG) | I YEAR | 24x2 (TWO BOOKLETS)<br>24 |
| 10 | 10 | 06-03-2026 FRIDAY | ZOOLOGY,ECONOMICS | II YEAR | 24 |
| 11 | 11 | 07-03-2026 SATURDAY | ECONOMICS<br>ECONOMICS ( BACKLOG) | I YEAR | 32<br>24 |
| 12 | 12 | 09-03-2026 MOMNDAY | MATHS IIB | II YEAR | 24 |
| 13 | 13 | 10-03-2026 TUESDAY | PHYSICS<br>PHYSICS ( BACKLOG) | I YEAR | 32<br>24 |
| 14 | 14 | 11-03-2026 WEDNESDAY | COMMERCE | II YEAR | 24 |
| 15 | 15 | 12-03-2026 THURSDAY | COMMERCE<br>COMMERCE 9 BACKLOG) | I YEAR | 32<br>24 |



# జనసేన పార్టీ బలోపేతానికి కృషి చేయాలి

### జనసేన క్రియా వాలంటీర్ ఇకపై జనసేన ఉద్యమిగా నామకరణం

### ఉమ్మడి జిల్లా అధ్యక్షులు డాక్టర్ పసుపులేటి హరిప్రసాద్

**తిరుపతి మేజర్న్యూస్:** జనసేన పార్టీ అధినేత ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఆలోచనలు, దూర దృష్టి మేరకు పార్టీ బలోపేతం కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయా లని హస్తకళల అభివృద్ధి కార్పొరేషన్ రాష్ట్ర చైర్మన్, జనసేన పార్టీ ఉమ్మడి చిత్తూరు జిల్లా అధ్యక్షులు డాక్టర్ పసుపులేటి హరిప్రసాద్ పిలుపునిచ్చారు. ఆదివారం



తిరుపతిలో జనసేన పార్టీ నగర అధ్యక్షులు రాజారెడ్డి అధ్యక్షతన జనసేన పార్టీ నాయకులు కార్యకర్తల సమావేశం జరిగింది. సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరైన పసుపులేటి హరిప్రసాద్ మాట్లాడుతూ ఇప్పటివరకు జనసేన క్రియా వాలంటీర్గా కొనసాగుతున్న వ్యవస్థను ఇకపై అధికారికంగా జనసేన ఉద్యమిగా నామకరణం చేశామన్నారు. జనసేన ఒక సాధారణ రాజకీయ పార్టీ కాదని ఇది ఒక ప్రజల ఆత్మగౌరవం సామాజిక న్యాయం పారదర్శక పాలన కోసం పుట్టిన ఉద్య మమని చెప్పారు. ఉద్యమి అనే పదం ప్రతి సభ్యులు సేవాభావం బాధ్యత నాయ కత్వపు లక్షణాలనుపెంపొందించే దిశగా ఉంటుందన్నారు. సభ్యత్వం అనేది కేవలం ఒక కార్డు మాత్రమే కాదని అది ఒక వ్యక్తిని మెంబర్ 2 లీడర్గా తీర్చిదిద్దే మార్గమ ని చెప్పారు. పార్టీ భావజాలాన్ని లోతుగా అర్థం చేసుకొని సిద్ధాంతాలకు అనుగుణం గా పనిచేసేందుకు ముందుకు వచ్చి పార్టీ సభ్యత్వం తీసు కునేవారు పార్టీ పోరాటానికి మరింత బలాన్ని చేకూర్చేలా కొత్తవారిని ప్రభావితం చేస్తూ ముందుకు సాగాలన్నారు. అనంతరం జనసేన పార్టీ నగర అధ్యక్షులు రాజారెడ్డి మాట్లాడుతూ ఉప ముఖ్యమంత్రి పవన్కళ్యాణ్ ఆదేశాల మేరకు జనసేన పార్టీని నియోజకవర్గం లో 50 డివిజన్లో బలోపేతం చేయడమే లక్ష్యంగా కృషి చేస్తామని చెప్పారు. కొత్త వారిని ప్రభావితం చేస్తూ నవతరంలోకి ప్రేరణ కలిగించి పార్టీలోకి ఆహ్వానిస్తూ సభ్యత్వాలు చేయించ కలగాలని చెప్పారు. ఈ సమావేశంలో బాబ్జి, రుయా హాస్పిటల్ డెవలప్మెంట్ సొసైటీ మెంబర్ భునపల్లి మునుస్వామి, రాజేష్ ఆచారి, కార్పొరేటర్లు దూది శివ, తిరుత్తని వేణుగోపాల్, సుధా, ఆర్కాట్ కృష్ణ ప్రసాద్, బత్తిన మధుబాబు, ఆకుల వనజ, కీర్తనలక్ష్మి, పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# జిల్లా స్థాయి ఆసుపత్రిగా అభివృద్ధికి కృషి

### ఎమ్మెల్యే అమర్, ఎంపీ దగ్గుమళ్ల ప్రసాద్ రావు

**పలమనేరు మేజర్న్యూస్:** పలమనేరు ఏరియా ఆసుపత్రిని జిల్లా స్థాయి ఆసుపత్రిగా అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తున్నట్లు పలమనేరు శాసనసభ్యు



లు అమర్నాథ్ రెడ్డి, చిత్తూరు ఎంపీ దగ్గు మళ్ల ప్రసాద్ రావు సంయుక్తంగా ప్రకటించారు. స్థానిక ఏరియా ఆసుపత్రిలో ఆదివారం 6000 లీటర్ల కెపాసిటీతో ఏర్పాటుచేసిన సోలార్ వాటర్ హీటింగ్ సిస్టంను వారు కలిసి ప్రారంభించారు. ఆసుపత్రిలోని వార్డులను వారు పరిశీలించి రోగులకు అక్కడ అందుతున్న సేవలను గురించి అడిగి తెలుసుకున్నారు. ఆస్పత్రిలో సౌకర్యాలు బాగున్నాయని వైద్యులు, సిబ్బంది సైతం సేవలు బాగా అందిస్తు న్నారని పలువురు కితాబిచ్చారు. తదనంతరం జరిగిన సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ పలమనేరు ఏరియా హాస్పిటల్లో అన్ని సౌకర్యాలు కల్పిస్తూ అప్గ్రేడ్ చేసేందుకు చర్యలు తీసుకుంటున్నామన్నారు. జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రిని ఇక్కడ తీసుకొచ్చేందుకు కృషి చేస్తున్నా మన్నారు. ఇప్పటికే రోగులకు అవసరమైన చాలా సౌకర్యాలను కల్పించడం జరిగిందని త్వరలో లిఫ్ట్ సౌకర్యం అందుబాటులోకి తీసుకు రానున్నట్లు పేర్కొన్నారు. ప్రస్తుతం ప్రారంభించిన 6000లీటర్ల వాటర్ హీటింగ్ సిస్టం తో రోజుకు సుమారు 300మంది రోగులు వేడి నీళ్లను వినియోగించుకో వచ్చని తెలియజేశారు. అయితే సౌకర్యాలతో పాటు పనిచేసే వైద్యులు, సిబ్బంది మంచిసేవలు అందించినప్పుడే ఆసుపత్రికి మంచి పేరు వస్తుందని ఆ దిశగా పనిచేసి అందరి మన్ననలు పొందాలని ఎంపీ సూచించారు. మెరుగైన సేవలు అందించిన వైద్య సిబ్బందిని వారు అభినందించారు. ఈకార్యక్రమంలో డిసిహెచ్ఎస్ పద్మాంజలి, ఆస్పత్రి సూపరింటెండేంట్ మమతా రాణి, మున్సిపల్ కమిషనర్ రమణా రెడ్డి వైద్యులు సుబ్రహ్మణ్యం, యుగంధర్, బాలాజీ కో ఆపరేటివ్ సూపర్ బజార్ అధ్యక్షులు ఆర్వి బాలాజీ, ఆసుపత్రి అభివృద్ధి కమిటీ సభ్యులు నాగరాజు, సుధాకర్, టీడీపీ నాయకులు కుట్టి, ఖాజా, క్రిష్ణ మూర్తి, మదన్, కిరణ్, పర్వీన్, మాభాష, లోకేష్, శ్రీనివాసులు, వెంకటరమణ, నదీమ్ పాల్గొన్నారు.

# కోడెగిత్తల జోరు - యువకుల బేజారు

**చంద్రగిరి, మేజర్న్యూస్:** సంక్రాంతి పండుగ సందర్భంగా జరిగే జల్లికట్టు వేడుకలు చంద్రగిరిలో ఇంకా కొనసాగిస్తున్నారు. ఆదివారం చంద్రగిరి పట్ట ణంలో జల్లికట్టు వేడుకలు వైభవంగా నిర్వహించారు. పశువుల జోరుకు యువకులు బేజారు పడగా అనేక మంది యువకులకు గాయాలైయ్యాయి. చంద్రగిరి గ్రామంలో ఆదివారం జల్లికట్టు వేడుకలు నిర్వాహకులు నిర్వహిం చారు. జల్లికట్టు సందర్భంగా పలు గ్రామాల నుంచి పశువులు వివిధ వాహనాల్లో తీసుకువచ్చారు. పశువుల కొమ్ములను అందంగా అలంకరించి వాటి కొమ్ములకు చెక్కపలకలు, టవళ్ళు, ఇతర బహుమతులు కట్టారు. పశువుల కొమ్ములకు ఉన్న బహుమతులను చేజిక్కించుకొనేందుకు వేలాది మంది ఇతర గ్రామాల నుంచి యువకులు పెద్దసంఖ్యలో హజరైయ్యారు. పండుగను తిలకించేందు జిల్లా నలుమూలల నుంచి ప్రజలు వచ్చారు. చూట్టు ప్రకల గ్రామాల నుంచి గ్రామస్తులు పెద్ద ఎత్తున పశువులను తీసు కు టవచ్చారు. పశువులను ముస్తాబు చేసిన తర్వాత ఉత్సహాంగా గ్రామ యువకులు పశువులను యువకులపై వదలిపెట్టారు. పశువులను నిలువ రించేందుకు యువకులు కొంత ఇబ్బంది పడ్డారు. ఈతరుణంలో పలువురి దాదాపు 20యువకులకు గాయాలైయ్యాయి.

**పశువుల కొమ్మును వంచి...** చంద్రగిరిలో జల్లికట్టు సందర్భంగా వచ్చిన పశువులను నిలువరించేందుకు పలువురు యువకులు విశ్వ ప్రయత్నం చేశారు. పశువులకు కొమ్ములకు ఉన్న బహుమతులను చేజిక్కించుకోవాలని ఉత్సాహంతో పశువులను నిలువరించి వాటి కొమ్ములకు ఉన్న విలువైన బహుమతులను లాక్కునే ప్రయత్నం చేశారు. అనేక పశువులు యువకులను తోసుకుంటూ ముందుకు పరుగులు పెట్టగా యువకులు సైతం పశువులను వదలకుండా వాటి వెంట పరుగులు తీస్తూ కొన్ని పశువులను నిలువరించ గలిగారు.



**ఇరు వర్గాల మధ్య ఘర్షణ...** చంద్రగిరిలో జరిగిన జల్లికట్టు ఉత్సవాలలో పశువుల యజమానులు, పశువులను నిలవరించేందుకు వచ్చిన యువకుల మధ్య ఘర్షణ చోటు చేసుకుంది. కొంతమంది పశుయజమానులు యువకు లపై దాడులు చేశారు. దాడుల్లో ముగ్గురు తీవ్రంగా గాయపడ్డారు.

**క్షతగాత్రులకు ప్రత్యేక చికిత్సలు...** చంద్రగిరిలో నిర్వహించిన జల్లికట్టులు పలువులు యువకులు గాయపడ్డారు. పశువుల కొమ్ములకు కట్టిన చెక్క పలకలు బహుమతుల గురించి కూడా పలువురు యువకులు వర్గాల వైపు ఘర్షణకు దిగారు. ఈ ఘర్షణలో ముగ్గురు తీవ్రంగా గాయపడ్డారు. గాయ పడిన వారిని చంద్రగిరి ఏరియా ఆసుపత్రికి తరలించారు. ఏరియా ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ అరుణ, పీహెచ్సీ వైద్యులు డాక్టర్ శిరీష ఆధ్వర్యంలో వైద్య సిబ్బంది వైద్య సేవలను అందించారు. జల్లికట్టు సందర్భంగా చంద్రగిరిలో పీహెచ్సి సిబ్బంది ప్రత్యేక వైద్య శిబిరం ఏర్పాటు చేశారు. గాయపడిన వెంటనే యువకులను తీసుకొచ్చి వైద్యం చేసి మందు లు ఉచితంగా పంపిణీ చేశారు. జల్లికట్టు సమయంలో జాగ్రత్తగా ఉండాలని వైద్యాధికారులు యువకులకు సూచించారు.

## గురుకుల బాలుర వసతి గృహంలో మన్ కీ బాత్

**వెదురుకుప్పం, మేజర్‌న్యూస్:** వెదురుకుప్పం మండలంలోని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గురుకుల బాలుర వసతి గృహంలో జిల్లా ఎస్సీ మోర్చా మాజీ ప్రధాన కార్యదర్శి పాముల శేషాద్రి కుమార్ ఆధ్వర్యంలో మన్ కీ బాత్ కార్యక్రమం జరిగింది. కార్యక్రమంలో మనిషి యొక్క స్థాయిని, స్థితిని మార్చేది చదువు ఒకటేనని ప్రధానమంత్రి నరేంద్ర మోడీ వివరించిన సన్నివేశం పలువురిని ఆకర్షించింది. మన్ కీ బాత్ కార్యక్రమాన్ని విద్యార్థులు, ప్రజలు వీక్షించారు. కార్యక్రమంలో బిజెపి ఎస్సీ మోర్చా జిల్లా అధ్యక్షుడు కొత్తపల్లి చిట్టిబాబు, జిల్లా ఎస్సీ మోర్చా ప్రధానకార్యదర్శి రంజిత్‌కుమార్, బిజెపి మాజీమండలఅధ్యక్షుడు విశ్వనాథరెడ్డి పాల్గొన్నారు.



## బాధ్యతలు చేపట్టిన ఎస్ఐ వెంకటేశ్వర చౌదరి

**దొరవారిసత్రం, మేజర్‌న్యూస్:** దొరవారిసత్రం స్టేషన్‌హౌస్ ఆఫీసర్‌గా నూతనంగా గరికపాటి వెంకటేశ్వర చౌదరి ఆదివారం బాధ్యతలు చేపట్టారు. గత రెండు రోజుల క్రితం సాధారణ బదిలీల్లో భాగంగా విఆర్‌లో ఉన్న ఎస్ఐను దొరవారిసత్రం ఎస్సైగా జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు బదిలీ చేశారు. దొరవారిసత్రంలో పనిచేస్తున్న ఎస్ఐ అజయ్ కుమార్‌ను సూళ్లూరుపేట ఎస్సైగా బదిలీ అయ్యారు. సూళ్లూరుపేటలో పనిచేస్తున్న ఎస్సై నాయుడుపేట ఎస్సైగా బదిలీ అయ్యారు. దీంతో ఆయా పోలీస్ స్టేషన్ సిబ్బంది ఎస్సైకు అభినందనలు తెలియజేశారు.



## నేడు డయల్ యువర్ ఎపిఎస్పిడిసిఎల్ సిఎండి

**తిరుపతి సిటీ, మేజర్‌న్యూస్:** వినియోగదారుల సమస్యల పరిష్కారం కోసం ఈనెల 23వ తేదీన ఉదయం 10 గం॥ల నుంచి మధ్యాహ్నం 12:30 గం॥ల వరకు 'డయల్ యువర్ సిఎండి' కార్యక్రమాన్ని ఏపీఎస్పీడీసీఎల్ నిర్వహించనుంది. ప్రతి సోమవారం నిర్వహించే డయల్ యువర్ సిఎండి కార్యక్రమం ద్వారా తిరుపతి, చిత్తూరు, నెల్లూరు, కడప, అన్నమయ్య, కర్నూలు, నంద్యాల, అనంతపురం, శ్రీసత్యసాయి జిల్లాల నుంచి వినియోగదారులు మొబైల్ నంబరు: 8977716661కు కాల్ చేసి తమ విద్యుత్ సమస్యలను సిఎండి దృష్టికి తీసుకురావచ్చు. ఈ కార్యక్రమం ద్వారా తమ విద్యుత్ సమస్యలను సిఎండి దృష్టికి తీసుకురాదలచిన వినియోగదారులు తమ వద్ద విద్యుత్ సర్వీసు నంబరు అందుబాటులో ఉండేలా చూసుకోవాలి.

## సాయిబాబా మందిరం కుంభాభిషేకంలో అంజూరు తారక శ్రీనివాసులు

**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:** శ్రీకాళహస్తి పట్టణంలో చెన్నై రోడ్డులో వేంచేసియున్న శ్రీ షిరిడి సాయిబాబా మందిరం మహాకుంభాభిషేక మహోత్సవం ఆదివారం వైభవంగా జరిగింది. ఈ ఆధ్యాత్మిక కార్యక్రమానికి శ్రీకాళహస్తీశ్వర స్వామి దేవస్థానం మాజీ ధర్మకర్తల మండలి అధ్యక్షులు అంజూరు తారక శ్రీనివాసులు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఆలయ ప్రాంగణానికి చేరుకున్న అంజూరు తారక శ్రీనివాసులుకు షిరిడిసాయి సేవాట్రస్ట్ సభ్యులు ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం ఆయన షిరిడి సాయిబాబా ప్రత్యేక పూజా కార్యక్రమాల్లో పాల్గొని మొక్కులు చెల్లించుకున్నారు. పూజా కార్యక్రమాల అనంతరం సాయి సేవా ట్రస్ట్ సభ్యులు అంజూరు తారక శ్రీనివాసులును శేషవస్త్రంతో ఘనంగా సత్కరించి, బాబా వారి తీర్థప్రసాదాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో రాము గుప్తా, ఆలయ ట్రస్ట్ సభ్యులు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని కుంభాభిషేక వేడుకలను కనులారా వీక్షించారు.



## డీకేపల్లిలో టీడీపీ డోర్-టు-డోర్ కార్యక్రమం

**కుప్పం, మేజర్‌న్యూస్:** కుప్పం మండలం 11వ క్లస్టర్ పరిధిలో డీకేపల్లిలో తెలుగుదేశం పార్టీ కుటుంబ సాధికార సమితి ఆధ్వర్యంలో డోర్-టు-డోర్ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో క్లస్టర్ ఇంచార్జ్ కె.కన్నన్ పాల్గొని ఇంటింటికీ వెళ్లి ప్రజల సమస్యలు, అవసరాలు తెలుసుకున్నారు. కన్నన్ మాట్లాడుతూ ప్రజల ఆశలు, అభిప్రాయాలను నేరుగా అర్థం చేసుకుని పరిష్కారాలు కనుగొనడం ప్రజాప్రతినిధుల బాధ్యత. ప్రభుత్వ సంక్షేమ కార్యక్రమాలు ప్రతి ఇంటికీ చేరేలా అవగాహన కల్పించడం కీలకం. ప్రత్యక్షంగా కలవడం ద్వారా మరింత సమర్థవంత సేవ అందించవచ్చు అని తెలిపారు. వేలు,నబీవుళ్ళ, సుభాన్‌బాబు, భాస్కర్, సోమశేఖర్, సాయికుమార్, ఉమాశంకర్, స్థానిక టీడీపీనాయకులు పాల్గొన్న ఈ కార్యక్రమానికి మంచి స్పందన లభించింది. ఏమైనా సమస్యలు ఉంటే ప్రభుత్వ విప్ ఎమ్మెల్సీ కంచర్ల శ్రీకాంత్గారు, ఏపీఎస్ఆర్టీసీ వైస్ చైర్మన్ పిఎస్ మునిరత్నం, పిఎంకె ఉడా చైర్మన్ డాక్టర్ సురేష్‌బాబు ద్వారా రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకి తెలియపరచి సమస్యలు పరిష్కరిస్తామని నాయకులు హామీ ఇచ్చారు.



## ఉయ్యాలవాడ నరసింహారెడ్డి చిత్రపటానికి నివాళులర్పించిన కలెక్టర్

**తిరుపతి బ్యూరో, మేజర్‌న్యూస్:** స్వాతంత్ర సమరయోధుడు ఉయ్యాలవాడ నరసింహారెడ్డి వర్ధంతి సందర్భంగా ఆదివారం తిరుపతి కలెక్టరేట్‌లో ఏర్పాటు చేసిన ఆయన చిత్రపటానికి పూలమాలు వేసి ఘన నివాళి అర్పించారు జిల్లా కలెక్టర్ ఎస్.వెంకటేశ్వర్, డీఆర్ఓ జి.నరసింహులు, పలువురు ఉన్నతాధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.



## రాస్ కృషి విజ్ఞాన సేవలు అభినందినీయం: కేంద్రమంత్రి

**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** రాస్ కృషి విజ్ఞాన కేంద్రం ద్వారా రైతాంగానికి అందిస్తున్నసేవలు అభినందనీయమని కేంద్ర వ్యవసాయ రైతు, గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్ అన్నారు. కేంద్ర మంత్రి పర్యటనలో భాగంగా ఆదివారం తిరుమలలోని శ్రీభాగ్య విశ్రాంతి నిలయంలో రాస్ కృషి విజ్ఞాన కేంద్రంపై ఆయన సమీక్ష నిర్వహించారు. ఐసిఏఆర్- ఆటారీ జోన్ 10డైరెక్టర్ డా.షేక్ ఎన్ మీరా కృషి విజ్ఞాన కేంద్రాల ద్వారా రైతులకు వ్యవసాయ, అనుబంధ రంగాలలో నూతన సాంకేతికతను చేరవేయటానికి నిర్వహిస్తున్న వివిధ కార్యక్రమాలను మంత్రికి తెలియజేశారు. రాస్ కృషి విజ్ఞాన కేంద్రం ద్వారా ఎస్.శ్రీనివాసులు మాట్లాడుతూ గత 33 సంవత్సరాలుగా జిల్లాలోని రైతులు, గ్రామీణ యువత, విస్తరణ అధికారులకు నిర్వహించిన వివిధ కార్యక్రమాల ప్రగతి ప్రభావం, మేలైన వ్యవసాయ సాంకేతికతలైన వరిలో నేరుగా విత్తే డ్రంసీడర్, వరీ నాటు యంత్రం, వివిధ పంటలలో అధిక దిగుబడినిచ్చే రకాలు, నేల నీటి సంరక్షణ పద్ధతుల విస్తరణ గురించి పవర్‌పాయింట్ ప్రేసెంటేషన్ ద్వారా మంత్రికివివరించారు. ఐసిఏఆర్ శాస్త్రవేత్తలు కె.వి.కెప్రగతిని శాస్త్రవేత్తలను మంత్రి ప్రశంసించారు. అనంతరం రాస్ కె.వి.కె తయారు



చేసిన ప్రచురణలు, విలువ ఆధారితఉత్పత్తులు విడుదల చేసి, ప్రదర్శనా క్షేత్రాల నిమిత్తం రైతులకు వరివిత్తనం, జీవ సంబందిత కీటకనాశకాలు, జీవన ఎరువులు, సూక్ష్మపోషకాలు మంత్రి చేతుల మీదుగా పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్, ఐసిఏఆర్- ఆటారీ డా.షేక్, ఎన్.మీరా, రాస్‌కెవికే చైర్మన్ డా.ఎస్.వెంకటరత్నం, వ్యవసాయ విస్తరణ సంచాలకులు డా.జి.శివన్నరాయణ, పశువైద్య విస్తరణ సంచాలకులు డా.బి.శోభామణి, ఐసిఏఆర్-ఆటారీ ప్రదాన శాస్త్రవేత్త, ఆర్ఏఆర్ఎస్ సహ పరిశోధనా సంచాలకులు డా.వి.సుమతి, జిల్లావ్యవసాయాధికారి ప్రసాదరావు, రాస్‌కె.వి.కె హెడ్ డా.ఎస్.శ్రీనివాసులు, శాస్త్రవేత్తలు, సిబ్బంది అభ్యుదయ రైతులు పాల్గొన్నారు.

## ఏఎస్ఐకు లయన్స్ ఉత్తమ సేవరత్న అవార్డు

**పుంగనూరు, మేజర్‌న్యూస్:** లయన్స్ క్లబ్ డిస్ట్రిక్ట్ గవర్నర్ ఆఫీషియల్ విజిట్ కార్యక్రమంలో భాగంగా లయన్స్ క్లబ్ డిస్ట్రిక్ట్ గవర్నర్ లయన్ అశ్వాత్ నారాయణ స్వామి,లయన్స్ డా.శివ, లయన్స్‌క్లబ్ అధ్యక్షులు



కె.బాలసుబ్రమణ్యం లయన్స్‌క్లబ్ సభ్యుల ఆధ్వర్యంలో ప్రజలకు విశిష్ట సేవలు అందించిన ప్రముఖులకు ఉత్తమ సేవరత్న అవార్డు అందజేశారు. ఈ కార్యక్రమంలో భాగంగా ఎఎస్ఐగా విధులు నిర్వర్తిస్తూ ఎవ్వరు లేకుండా అనాథలుగా మరణించిన వారికి సుమారు కొన్ని సంవత్సరాల పాటు స్వచందంగా ముందుండి దహన సంస్కారాలు నిర్వర్తిస్తూ చివరి మజిలీలో మీకు నేనున్న అంటూ అన్ని తానై నిలుస్తున్న మానవమూర్తికి డిస్ట్రిక్ట్ గవర్నర్ లయన్ అశ్వాత్ నారాయణ స్వామి, లయన్ డా.శివ, ముత్యాలు, వరదా రెడ్డి,కె. బాలసుబ్రమణ్యం సభ్యుల ఆధ్వర్యంలో శనివారం రాత్రి లయన్స్ క్లబ్ ఆఫ్ పుంగనూరు ఉత్తమ సేవరత్న అవార్డును అందించి ఘనంగా సత్కరించారు. ఏఎస్ఐ అశ్వాత్ నారాయణ మాట్లాడుతూ మాకు ఇలాంటి గుర్తింపుతో అవార్డు అందించిన లయన్స్‌క్లబ్ వారికి ధన్యవాదములు తెలియజేస్తున్నానన్నారు. ఈ కార్యక్రమంలో కార్యక్రమంలో లయన్స్ క్లబ్ సభ్యులు పాల్గొన్నారు.

## ప్రజాస్వామ్యంపై బీజేపీకి నమ్మకం లేదు

**వెదురుకుప్పం, మేజర్‌న్యూస్:** బీజేపీ నాయకులకు, ఆర్ఎస్ఎస్ కార్యకర్తలకు ప్రజాస్వామ్యంపై నమ్మకం లేదని చిత్తూరు జిల్లా కాంగ్రెస్ మాజీ అధ్యక్షుడు పోటుగారి భాస్కర్ ఏద్దేవా చేసారు. ఆదివారం ఒక ప్రకటనలో ఆయన మాట్లాడుతూ ఢిల్లీలో జరిగిన (ఏఐ) సమ్మిట్ కార్యక్రమంలో, చైనాలో తయారైన రోబోను, స్వదేశీ తయారీగా చూపిస్తూ, దేశ ప్రతిష్టను, దేశ గౌరవాన్ని దిగజార్చిన మోడీ ప్రభుత్వవైనంపై శాంతియుతంగా నిరసన కార్యక్రమాన్ని చేపట్టిన యువజన కాంగ్రెస్ నాయకులపై, కార్యకర్తలపై బీజేపీ మూకలు దాడులకు తెగబడటం హేయమైనచర్య అన్నారు. బిజెపి హింసకు మారుపేరుగా మారిందని, ప్రజాస్వామ్యాన్ని, రాజ్యాంగాన్ని అపహాస్యం చేస్తోందన్నారు. రానున్న కాలంలో ప్రజాకోర్టులో తగినమూల్యం చెల్లించుకోక తప్పదన్నారు. బీజేపీ నాయకులు చేసే అరాచకాలకు టీడీపీ, జనసేన పార్టీలు వంత పాడుతున్నాయని. ఎన్ని దాడులు చేసినా కాంగ్రెస్ పార్టీ ప్రజాస్వామ్య బద్దంగా ఎదుర్కొంటుందని పోటుగారి భాస్కర్ గుర్తుచేసారు.



## హ్యాపీ సండే కార్యక్రమంలో ఎమ్మెల్యే కురుగొండ్ల

**వెంకటగిరి, మేజర్‌న్యూస్:** ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ఆదేశాల మేరకు వెంకటగిరి మున్సిపాలిటీలో చిన్నారుల ఆటపాటలు, కళాకారుల ప్రదర్శనలతో ఆదివారం నిర్వహించిన హ్యాపీ సండే కార్యక్రమంలో పాల్గొన్న శాసనసభ్యులు కురుగొండ్ల రామకృష్ణ మాట్లాడుతూ ముఖ్యమంత్రి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రజల మానసిక ఉల్లాసం కోసం సంతోషంగా, ఉత్సాహంగా ఉండాలని రాష్ట్రవ్యాప్తంగా ఈ కార్యక్రమం చేఎట్టామన్నారు. ఈ కార్యక్రమం చిన్నారులతో సాంస్కృతిక కార్యక్రమాలు. పట్టణ ప్రముఖుల సమక్షంలో వేడుకలు ప్రతి ఆదివారం ఇదే విధంగా ఉత్సాహభరితమైన వాతావరణంలో జరుపుకోవాలని ప్రజలకు తెలియజేస్తున్నానన్నారు.



## సర్వసభ్య సమావేశానికి హాజరుకాని అధికారులపై ఎంపీపీ అసహనం

**రామచంద్రపురం, మేజర్‌న్యూస్:** మండల సర్వసభ్య సమావేశానికి మండల స్థాయి అధికారులు హాజరు కాకపోవడంపై ఎంపిపి ఏవి బ్రహ్మానంద రెడ్డి అసహనం వ్యక్తం చేశారు ఆదివారం ఎంపీడీవో కార్యాలయంలో మండల సర్వసభ్య సమావేశం జరిగింది ఈ సందర్భంగా నడవలూరులో జరిగిన అభివృద్ధి పనులకు పంచాయతీ




కార్యదర్శి సుమలత బిల్లులు చెల్లించడంలో నిర్లక్ష్యం వహిస్తుందని సర్పంచ్ గణపతి రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు రైతులకు యూరియా కొరత లేకుండా చూడాలని వ్యవసాయ అధికారి మమతకుఎంపీపీ సూచించారు ఇసుక గ్రావెల్ అక్రమ రవాణాపై తాసిల్దార్ మధుసూదన్ రావుకఠిన చర్యలు తీసుకోవాలని అన్నారు ఉప్పులంక సమీపంలోని దద్దనాల బండపై వాటర్షెడ్ పథకంలో నిర్మించిన కళ్ళమునుధ్వంసం చేసిన అనుపల్ల ఫీల్డ్ అసిస్టెంట్‌పై చర్యలు తీసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి ఢిల్లీ రాని ఎంపీడీవో ఇంచార్జి చంద్రశేఖర్ రెడ్డి తాసిల్దార్ మధుసూదన్ రావు వైస్ ఎంపీపీ లావణ్య చంద్రబాబు ఎంపీటీసీలు మంజుల సిద్ధారెడ్డి జ్ఞానమ్మ కృష్ణవేణి అమ్మ మునేంద్ర బాబు సర్పంచులు మురగయ్య గణపతి రెడ్డి హేమాల్ రెడ్డి, వేణునాయుడు, సర్పంచులు ఎంపీటీసీలు అధికారులు పాల్గొన్నారు.

## ఘనంగా లిటిల్ రోస్ గ్లోబల్ స్కూల్ వార్షికోత్సవ వేడుకలు

**చిత్తూరు ప్రతినిధి, మేజర్‌న్యూస్:** గత 40 సంవత్సరాలుగా చిత్తూరు పరిసర ప్రాంతాల్లోని







విద్యార్థులకు క్రమశిక్షణ విలువలతో కూడిన విద్యను అందిస్తున్న లిటిల్ రోస్ గ్లోబల్ స్కూల్ 40 వ వార్షికోత్సవం ఆదివారం స్థానిక నాగయ్య కళాక్షేత్రంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా వేముఇంజనీరింగ్ కళాశాలఅధినేత చంద్రశేఖర్ నాయుడు, పోస్టల్ సూపర్డెంట్ లక్ష్మణ్, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అదనపు జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి వెంకట ప్రసాద్ పాల్గొన్నారు. గ్రాడ్యుయేషన్ పూర్తి చేసుకున్న చిన్నారులను సన్మానించి గ్రాడ్యుయేషన్ పత్రాలను అందించారు. నేటి సమాజంలో చదువు యొక్క ప్రాధాన్యతను గుర్తించి గత 40 సంవత్సరాలుగా లిటిల్ రోస్ గ్లోబల్ స్కూల్ చిత్తూరు పరిసర ప్రాంతాల్లోని విద్యార్థుల భవిష్యత్తును తీర్చిదిద్దుతోందని వక్తలు కొనియాడారు. విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. ఈ కార్యక్రమంలో లిటిల్ రోస్‌గ్లోబల్ స్కూల్ అధినేత గోపాల కృష్ణమూర్తి, లోహిత్, పాఠశాల ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

## వన్నెకుల క్షత్రియ ఐక్యతను సాధిద్దాం

**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:** వన్నియకుల క్షత్రియుల ఆత్మీయ సమ్మేళనం వివాహ పరిచయ



వేదిక కార్యక్రమం వాల్ పోస్టర్స్‌ని శ్రీకాళహస్తి వన్నియకుల క్షత్రియులు ఆవిష్కరించారు. వన్నియకుల క్షత్రియ కార్పొరేషన్ డైరెక్టర్స్ మిన్నల్ రవి, బాలసుబ్రమణ్యం అయ్యంగారు, ముని రత్నంరెడ్డి మాట్లాడుతూ వన్నియకుల క్షత్రియులు ఐక్యంగా వున్నారని, మంచి అవగాహనతో అన్ని రంగములలో అభివృద్ధి చెందుచున్నారన్నారు. వన్నియకుల బంధువులందరూ ఒకే వేదిక దగ్గర కలవడము చాలా సంతోషముగా ఉందని చెప్పారు. తిరుపతిలో జరుగబోవు ఈ సమావేశంనకు వన్నియకుల క్షత్రియులందరు విచ్చేసి విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో వన్నియకుల క్షత్రియ సంఘం నాయకులు మేళాగారం సుబ్రహ్మణ్యం రెడ్డి, పేట బాలాజీ రెడ్డి, యం.యస్.రెడ్డి, జనార్ధన్ రెడ్డి, రామారావు, కరుణాకర్ రెడ్డి, రుద్రా కిశోర్, రాము, మధు, ప్రసాద్ పాల్గొన్నారు.

### తెలుగుదేశం పార్టీ మహిళా కార్యదర్శి దుర్గ జ్ఞాపకార్థం

## 40వ డివిజన్‌లో సీసీ రోడ్డు ప్రారంభోత్సవం

**చిత్తూరు ప్రతినిధి మేజర్‌న్యూస్:** చిత్తూరు నగర పాలక సంస్థ పరిధిలోని 40వ డివిజన్‌లో టౌన్ బ్యాంక్ మాజీ చైర్మన్ షణ్ముగం కుమార్తె, తెలుగుదేశంపార్టీ మహిళా కార్యదర్శి దుర్గ జ్ఞాపకార్థం స్థానిక ప్రజల కోరిక మేరకు నగరపాలక సంస్థ నిధులతో నిర్మించిన సీసీ రోడ్డును ఆదివారం మధ్యాహ్నం ఘనంగా ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి రాష్ట్ర రోడ్డు రవాణా శాఖ క్రీడాయువజనశాఖ మంత్రి మండిపల్లి రాం



ప్రసాద్ రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరై రిబ్బన్ కట్ చేసి రోడ్డును ప్రారంభించారు. కార్యక్రమంలో చిత్తూరు శాసనసభ్యులు గురజాల జగన్మోహన్, చిత్తూరు పార్లమెంట్ నాయకుడు షణ్ముగ రెడ్డి, ప్రధాన కార్యదర్శి సునీల్ కుమార్ చౌదరి పాల్గొన్నారు. మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ నగరంలోని ప్రతి డివిజన్‌లో మౌలిక వసతుల అభివృద్ధికి ప్రభుత్వం కట్టుబడి ఉందని తెలిపారు. స్థానిక ప్రజల అభ్యర్థన మేరకు సీసీ రోడ్డు నిర్మాణం చేపట్టడం సంతోషకరమని పేర్కొన్నారు. ఎమ్మెల్యే గురజాల జగన్మోహన్ మాట్లాడుతూ దుర్గ సేవలను స్మరించుకుంటూ ఈ రోడ్డును ఆమె జ్ఞాపకార్థం నిర్మించడం అభినందనీయమన్నారు.

## క్రీడలతో వ్యక్తిత్వ వికాసం సాధ్యం

**తిరుపతి ఎడ్యుకేషన్ మేజర్‌న్యూస్:** యువత ధృతమైన ఆరోగ్యానికి ఆత్మవిశ్వాసం పెంపుకు



క్రీడలు దోహదపడతాయని, విద్యతోపాటు క్రీడ పోటీలలో నైపుణ్యం పెంపొందించుకుంటే సమగ్ర వ్యక్తిత్వవికాసం సాధ్య మవుతుందని సెట్విన్ సీఈఓ డాక్టర్ యశ్వంత్ అన్నారు. కేంద్ర యువజన వ్యవహారాల క్రీడా మంత్రిత్వ శాఖ, మైభారత్ చిత్తూరు ఆధ్వర్యంలో ఆదివారం యూత్‌హాస్టల్ గ్రౌండ్‌లో జిల్లాస్థాయి పురుషులకు వాలీబాల్ పోటీలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరై క్రీడలు శారీరిక ఆరోగ్యానికి దోహదపడతాయని, విద్యతోపాటు ప్రతి ఒక్కరూ క్రీడల్లో రాణించాలని సూచించారు. మై భారత్ ఉమ్మడి చిత్తూరు జిల్లా యువజన అధికారి బి.ప్రదీప్ కుమార్ మాట్లాడుతూ క్రీడలు శారీరక దృఢత్వంతో పాటు మానసిక స్థైర్యాన్ని కూడా పెంపొందిస్తాయన్నారు. మై భారత్ కమిటి మెంబర్ డా సోమ శేఖర్ మాట్లాడుతూ విద్యార్థులు క్రీడలను తమ జీవితంలో ఒక భాగంగా మలచుకోవాలన్నారు. మాస్ అధ్యక్షులు జ్ఞానశేఖర్ రెడ్డి మాట్లాడుతూ యువత అందరూ స్వచ్ఛందంగా మై భారత్ కార్యక్రమాలలో పాల్గొని, కేంద్ర ప్రభుత్వ అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు. ఈ పోటీలలో పురుషుల వాలీబాల్‌కు 16జట్లు పాల్గొన్నారు. ఇందులో విజేతలుగా నిలిచిన ఎస్వీ యూనివర్సిటీ పురుషుల వాలీబాల్ జట్టు ప్రథమ స్థానంలో నిలిచి మొదటి బహుమతి 6000, రెండవ బహుమతి బాలాజీ వాలీబాల్ టీం రూ.4వేలు అందుకున్నారు. ఈ కార్యక్రమంలో అరుణ, జూలియన్ రాజు, స్టేడియం సిబ్బంది, మై భారత్ కేంద్ర సిబ్బంది వాలంటీర్లు జిల్లా యువత పాల్గొన్నారు.

# శ్రీకాళహస్తి బలిజ భవనం నిర్మాణానికి భూమి పూజ

**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:** తిరుపతి జిల్లా శ్రీకాళహస్తి పట్టణంలో బలిజ కాపు భవనం నిర్మాణానికి భూమి పూజ వైభవంగా జరిగింది. ఈ కార్యక్రమంలో పార్టీలకతీతంగా బలిజకులస్తులు హాజరయ్యారు. రాజకీయ పార్టీలకు సంబంధించిన బలిజ సోదరులు నాయకులు, ప్రభుత్వ ఉద్యోగులు స్వచ్ఛందంగా వచ్చి కార్యక్రమంలో పాల్గొ న్నారు. 6 నెల లులో శ్రీకాళహస్తిలో బలిజ భవనం నిర్మాణం పూర్తవుతుందని నాయకులు తెలిపారు. శ్రీకాళహస్తి పట్టణంలో బలిజ భవనం కల ఈరోజు నెరవేరిందన్నారు. శ్రీకాళహస్తి నియోజకవర్గంలో బలిజ కమ్యూనిటీ ఎక్కువగా ఉన్నది. బలిజ భవనం నిర్మాణం జరగలేదని ఈరోజు శ్రీకాళహస్తి ప్రాంతం బలిజ సోదరులందరూ ఒక తాటి పైకి వచ్చి భవనంనిర్మాణానికి తమవంతు కృషి చేస్తున్నారు. ఈ కార్యక్రమానికి హాజరైన బలిజసోదరులకు బలిజ కమ్యూనిటీ పెద్దలు ధన్యవాదాలు తెలిపారు. ఇతర ప్రాంతాలలో బలిజ కమ్యూనిటీ భవనాలు ఉన్నాయి. శ్రీకాళహస్తి ప్రాంతంలో లేదు. విజయవాడ, గుంటూరు, శ్రీశైలం, కాణిపాకం ప్రాంతాలలో బలిజ కమ్యూనిటీ భవనాలు



ఉన్నాయి. ఆ కమ్యూనిటీ భవనాలలో బలిజ సోదరులకు సదుపాయాలు, భోజనాలు అవకాశాలు ఉన్నాయి. ఈ కార్యక్రమంలో శ్రీకాళహస్తి బలిజ నాయకులు కోలా ఆనంద్, అంజూరు తారక శ్రీనివాసులు. శెట్టిపల్లి సురేష్, ముత్యాల పార్థసారథి,కొట్టే సాయి ప్రసాద్, స్వర్ణ మూర్తి, ఉప్పు కిష్టయ్య, పూల కృష్ణమూర్తి, దేవస్థానం పాలక మండలి సభ్యులు దండి రాఘవయ్య, గరికపాటి చంద్ర, వెంకటేష్ దుమ్ము రాయల్, నరేంద్ర కండ్రిగ ఉమా, గాజుల సత్యం, పగడాలరాజు, మొగరాల గణేష్, షణ్ముగం, ప్రభా కర్, పగడాల ప్రతాప్, చిలకాగోపి, హరీష్‌రాయల్, వేణుగోపాల్, తుకారం, జాజాల ముని, మున్నా రాయల్, నియోజకవర్గం బలిజ నాయకులు పాల్గొన్నారు.

# లయన్స్ క్లబ్, ఆక్సిస్ బ్యాంకు ఆధ్వర్యంలో మెగా రక్తదాన శిబిరం

**కుప్పం, మేజర్‌న్యూస్:** లయన్స్‌క్లబ్ అప్ కుప్పం వారియర్స్ ఆధ్వర్యంలో కుప్పం నియోజకవర్గంలోని ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిలో ఆదివారం మెగా రక్తదాన శిబిరం ఘనంగా నిర్వహించారు. ఈశిబిరానికియువత, స్వచ్ఛంద సేవకులు



హాజరై రక్తదానం చేసి తమ సామాజిక బాధ్యతను చాటుకున్నారు. లయన్స్ క్లబ్ అఫ్ కుప్పం వారియర్స్ అడ్వైసర్ మహేష్ జన్మదినం పురస్కరించుకొని కుప్పం ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిలో ఆదివారం మెగా రక్తదాన శిబిరం ఘనంగా నిర్వహించారు. ఆసుపత్రి వైస్ ఛైర్ పర్సన్ బాగ్యలక్ష్మి త్రిలోక్ మాట్లాడుతూ రక్తదానం మహాదానం అని, అత్యవసర పరిస్థితుల్లో రక్తం అనేకమంది ప్రాణాలను కాపాడుతుందని తెలిపారు. ప్రతిఒక్కరూ ఆరోగ్యంగా ఉన్నప్పుడు రక్తదానం చేయాలని, ఇలాంటి సేవాకార్యక్రమాలు మరింత విస్తరించాలని ఆమె ఆకాంక్షించారు. మెడికల్‌సూపరింటెండెంట్ మాట్లాడుతూ ప్రభుత్వ ఆసుపత్రిలో అత్యవసర చికిత్సలకు రక్త నిల్వలు ఎంతో అవసరమని చెప్పారు. లయన్స్ క్లబ్ నిర్వహిస్తున్న ఈ మెగా శిబిరం ద్వారా అవసరమైన రక్త నిల్వలు సమకూరుతాయన్నారు. లయన్స్‌క్లబ్ అడ్వైజర్ మహేష్ మాట్లాడుతూ సమాజసేవే తమ ప్రధాన లక్ష్యమన్నారు. రక్తదానం ద్వారా అనేక మంది రోగులకు ప్రాణదానం చేసినట్టే అవుతుందని చెప్పారు. ఈ కార్యక్రమంలో అత్యధికంగా ద్రావిడ విశ్వవిద్యాలయ విద్యార్థి కౌన్సిల్ వారు పాల్గొన్నారు. మొత్తంగా 52మంది వచ్చి రక్తదానం చేశారు. ఈ కార్యక్రమంలో ఆసుపత్రి డైరెక్టర్స్ విజయ కుమార్‌రెడ్డి, డా.శ్యామల, డా.హరిప్రియ, డా.సుప్రియ, ఆక్సిస్ బ్యాంకు మేనేజర్ హరిప్రసాద్ లయన్స్‌క్లబ్ సభ్యులు, సెల్వం, శివ తేవర్, ప్రసాద్, చరణ్, జయరాంనాయుడు, డా.కృష్ణమూర్తి, డా.వరద రాజులు, రామచంద్రమిషన్ నాగరాజ్, యూనివర్సిటీ స్టూడెంట్స్ కౌన్సిల్‌అధ్యక్షుడు ఓభన్న, ప్రభుత్వడిగ్రీ కళాశాల ఎన్ఎస్ఎస్ విద్యార్థులు, గ్రేస్ మేరీ చారిటబుల్ ట్రస్ట్ జాయిస్ మేరీ, కుప్పం కుర్రాళ్ల సోషల్ మీడియా టీం, ఆసుపత్రి సిబ్బంది స్థానిక ప్రజలు పాల్గొన్నారు. రక్తదాతలకు ప్రశంసాపత్రాలు అందజేసి కృతజ్ఞతలు తెలిపారు.

## నూతన బస్సు షెల్టర్‌ను ప్రారంభించిన సీఐ

**పుంగనూరు మేజర్‌న్యూస్:** లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఆదివారం రాంపల్లి వద్ద లయన్స్ క్లబ్ డయాలసిస్ సెంటర్ ప్రక్కన నూతన బస్సు షెల్టర్ ను డిస్ట్రిక్ట్ గవర్నర్ లయన్ అశ్వాత్ నారాయణ స్వామి, లయన్ డా. శివల ఆధ్వర్యంలో విశిష్ట అతిథులు సిఐ సుబ్బారాయుడు చేతుల మీదుగా నూతన బస్సు షెల్టర్ ప్రారంభించడం జరిగింది. సిఐ సుబ్బరాయుడు మాట్లాడుతూ ఎందరో డయాలసిస్ రోగులకు అందుబాటులో డయాలసిస్ సెంటర్ ఏర్పాటు చేసి ఉచితంగా చికిత్సలు అందించడం చాలా మంచి కార్యక్రమమని లయన్స్ క్లబ్ వారి డయాలసిస్ సేవలు ప్రజలు సద్వినియోగం చేసుకొని ఆరోగ్యంగా జీవించాలన్నారు. అలాగే సేవలు అందిస్తున్న లయన్స్ క్లబ్ సభ్యులను



అభినందించారు. లయన్స్ క్లబ్ సభ్యులు సిఐ సుబ్బారాయుడుని సన్మానించి ఆయనకు లయన్స్ డయాలసిస్ సెంటర్ జ్ఞాపికను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఏఎస్సై. అశ్వాత్ నారాయణ, లయన్స్ క్లబ్ సభ్యులు ట్రజరర్ కేశవ రెడ్డి,త్రిమూర్తి రెడ్డి, శ్రీరాములు, ఇనాయతుల్లా షరీఫ్, అమరావతి సురేష్, సతీష్ కుమార్, మహిపాల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# మరమ్మత్తులు చేయండి మహాప్రభో.. ఎన్ఎస్ఆర్ కాలనీ వాసులు వేడుకోలు

**నాయుడుపేట, మేజర్‌న్యూస్:** పాలకుల నిర్లక్ష్యమో అధికారుల అలసత్వమో ఏది కారణమైతేనేమి సుమారు 45 సంవత్సరాలు క్రితం నిర్మించిన వాటర్ షెడ్ మరమ్మత్తులు చేయాలని ఆ కాలనీవాసులు కోరుతున్నారు. వివరాల్లోకెళ్తే నల్లపరెడ్డి శ్రీనివాసులు రెడ్డి పేరుతో ఉన్న ఎన్ఎస్ఆర్ కాలనీలో 1986సంలో అప్పటి గ్రామపెద్ద గూటూరు రోశయ్య నేతృత్వంలో ఎంపీ చింతమోహన్. ఎమ్మెల్యే మదనం భేటీ మనేయ్య కలెక్టర్ సుజాత రావుతో కలిసి ఉమ్మడి రాష్ట్రంలోనే నంబర్ టుగా పేరుగాంచిన రెవిన్యూ శాఖ మంత్రిగా ఉండిన దివంగత నేత నల్లపురెడ్డి



శ్రీనివాసులు రెడ్డి ప్రారంభించిన మంచినీటి సరఫరా భవనం నేడు శిథిలావస్థకు చేరుకుంది. తాగునీటికి ప్రాధాన్యతనిస్తూ వేలాదిమంది కాలనీవాసులకు దాహార్తిని తీరుస్తున్న ఈభవనం ప్రస్తుతం కూలేందుకు సిద్ధంగా ఉందని కాలనీవాసులు అంటున్నారు. ఆ ప్రాంతవాసులు ఈ భవనాన్ని మరమ్మత్తులు చెయ్యాలని పలుమార్లు పాలకులను అధికారులను కోరిన ప్రయోజనం లేకుండా పోయిందన్నారు. ఈ విషయంపై ఆ గ్రామ మాజీ వార్డు మెంబర్ గూటూరు శారదమ్మ మాట్లాడుతూ ఈ వాటర్ భవనాన్ని తక్షణం మరమ్మత్తులు చేపట్టి ఈ గ్రామ ప్రజలందరకి త్రాగునీరుకి ఎలాంటి అసౌకర్యం లేకుండా కొనసాగించాలని విజ్ఞప్తి చేశారు. నా అనుభవంలో గత 40 సంవత్సరాలుగా తాగునీరు అందిస్తున్న ఈ షెడ్డు పైకప్పు (బండ) పెచ్చులు ఊడి కూలెందుకు సిద్ధంగా ఉన్న భవనాన్ని తక్షణమే మరమ్మతులు చేపట్టి కాలనీ ప్రజల కష్టాలను తీర్చాలని కోరారు. ఈ సమస్యపై స్పందిస్తూ ఆ కాలనీవాసులు గోవిందు వాసు. హజరత్. రాజశేఖర్. సుబ్రహ్మణ్యం. రవణమ్మ తక్షణం మరమ్మత్తులు చేపట్టి మోటారు విద్యుత్ పరికరాలను కాపాడి నిరంతరం త్రాగునీటి సరఫరా జరిగేలా చర్యలు చేపట్టాలని సూళ్లూరుపేట నియోజకవర్గం శాసన సభ్యురాలు డాక్టర్ నెలవల విజయశ్రీను నెలవల సుబ్రహ్మణ్యంను నాయుడుపేట పట్టణ అధ్యక్షులు షేక్ రఫీను అధికారులను కోరారు.

# తిరుపతిలో బలిజ భవన్ నిర్మాణానికి కూటమి ప్రభుత్వం అన్ని విధాలుగా సహకరిస్తుంది



**టిడిపి రాయలసీమ కోఆర్డినేటర్ దీపక్ రెడ్డి..**
**భవన నిర్మాణానికి నిధులు ఇచ్చేందుకు**
**బలిజ కులస్తులు ఆసక్తి చూపుతున్నారు..**
**క్లియరెన్స్ వచ్చిన వెంటనే పనులు ప్రారంభిస్తాం...**

**తిరుపతి, మేజర్ న్యూస్:** బలిజ, కాపు లు శ్రీకృష్ణదేవరాయల వారసులుగా రాజకీయంగా సామాజికంగా విశిష్ట సేవలు అందిస్తున్న వారి బలిజ పవన్ నిర్మాణానికి కూటమి ప్రభుత్వం అన్ని విధాలుగా సహకరిస్తుందని తెలుగుదేశం పార్టీ రాయలసీమ రీజనల్ కోఆర్డినేటర్ మాజీ ఎమ్మెల్సీ దీపక్ రెడ్డి తెలిపారు. ఆదివారం తిరుపతిలోని ఒక ప్రైవేటు హోటల్లో బలిజ భవన్ డెవలప్మెంట్ సొసైటీ కార్యవర్గ సమావేశం జరిగింది. ఈ సమావేశానికి దీపక్ రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరై ప్రసంగించారు. బలిజ సమాజం చరిత్ర పరంగా గొప్ప వారసత్వాన్ని కలిగి ఉందని చెప్పారు. సామాజికంగా రాజకీయంగా బలిజలు, కాపులు రాష్ట్రంలో ఎంతో రాణిస్తున్నారని, వారికి ఒక ప్రత్యేక గుర్తింపు ఉందని పేర్కొన్నారు. నా రాజకీయ జీవన ప్రయాణంలో తనకు మార్గదర్శకులు అయిన గురువులు కూడా బలిజ సామాజిక వర్గానికి చెందిన వారేనని గుర్తు చేసుకున్నారు. తిరుపతిలో బలిజ పవన్ నిర్మాణానికి అన్ని విధాలుగా పూర్తి సహాయ సహకారాలు అందించేందుకు కూటమి ప్రభుత్వము సిద్ధంగా ఉందన్నారు. ఈ అంశాన్ని ప్రత్యేకంగా తీసుకుని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, యువనేత విద్యా శాఖ మంత్రి నారా లోకేష్ ల దృష్టికి తీసుకువెళ్లి నిర్మాణానికి కావలసిన అన్ని అనుమతులు త్వరితగతిన ఇప్పించేందుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ సమావేశానికి ఆహ్వానించిన టిడిపి రాష్ట్ర అధికార ప్రతినిధి డాక్టర్ కోడూరు బాలసుబ్రమణ్యం తో పాటు బలిజ భవన్ డెవలప్మెంట్ సొసైటీ సభ్యులకు ప్రత్యేక ధన్యవాదాలు దీపక్ రెడ్డి చెప్పారు. అనంతరం టిడిపి రాష్ట్ర అధికార ప్రతినిధి డాక్టర్ కోడూరు బాలసుబ్రమణ్యం మాట్లాడుతూ 2014 లో టిడిపి ప్రభుత్వం లో ఉన్నప్పుడు తిరుపతిలో బలిజబవన్ నిర్మాణం కోసం భూమిని కేటాయించడం జరిగిందన్నారు. ఆ సమయంలో రెండు కోట్ల రూపాయల నిధులు కూడా టిడిపి ప్రభుత్వం మంజూరు చేసిందని గుర్తు చేశారు. అయితే నిధులు విడుదలలో జాప్యం జరగడంతో పాటు ఆ తరువాత అధికారంలోకి వచ్చిన వైసిపి ప్రభుత్వం బలిజ భవన్ నిర్మాణాన్ని, నిధుల మంజూరును పూర్తిగా పక్కన పెట్టేసారని ఆరోపించారు. దీంతో తిరుపతి నియోజకవర్గంలోని బలిజ సామాజిక వర్గానికి పూర్తి నిరాశ పరిచారని పేర్కొన్నారు. తిరుపతిలో నిర్మించబోయే బలిజ భవన్ ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా ఉన్న బలిజ సామాజిక వర్గానికి ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని, సభలు, సమావేశాలు ఏర్పాటు చేసుకోవడానికి ఎంతో అనుకూలంగా ఉండడంతో పాటు బలిజ యువతకు విద్య, ఉద్యోగ శిక్షణ కార్యక్రమాలకు ఎంతో అనువుగా ఉంటుందని తెలిపారు. టిడిపి కూటమి ప్రభుత్వం బలిజ భవన్ నిర్మాణానికి సంబంధించి పూర్తిస్థాయిలో క్లియరెన్స్ ఇవ్వడంతో పాటు నిధులను మంజూరు చేస్తే త్వరితగతిన పూర్తిచేసి బలిజలకు అందుబాటులోకి తీసుకొస్తామని డాక్టర్ కోడూరు బాలసుబ్రమణ్యం తెలిపారు. మాజీ ఎమ్మెల్యే సుగుణమ్మ, టిడిపి రాష్ట్ర కార్యదర్శి బుల్లెట్ రమణ, బలిజ డెవలప్మెంట్ సొసైటీ కార్యదర్శి చిన్న రాయల్ లు మాట్లాడుతూ బలిజ పవన్ నిర్మాణానికి నిధులు ఇచ్చేందుకు అన్ని రంగాలలో అభివృద్ధి చెందిన బలిజ ప్రముఖులు సిద్ధంగా ఉన్నారన్నారు. ఎడిఫై విద్యాసంస్థల అధినేత ప్రణీత్ కుమార్, డెవలప్మెంట్ సొసైటీ అధ్యక్షులు వసంతం శ్రీనివాసులు, అంతరాజి చంద్రశేఖర్, టిడిపి తిరుపతి పార్లమెంటు కార్యదర్శి జెడబ్ల్యూ. విజయ్ కుమార్, రాష్ట్ర పంచాయతీరాజ్ చాంబర్ ఉపాధ్యక్షులు సింగంశెట్టి సుబ్బరామయ్య, దేపూరి భాస్కర్, సిరిగిరి దిలీప్ జయ కృష్ణ, క్రికెట్ విజయ్ రాయల్, కోట చక్రపాణి బండ్ల లక్ష్మీపతి రాయల్, చింతంశెట్టి మధు రాయల్, తుపాకుల మురళి వైష్ణవి సుజాత సూర్య కుమారి పోలీ సునీత జిల్లా నలుమూలల నుంచి వచ్చిన బలిజ డెవలప్మెంట్ సొసైటీ సభ్యులు పాల్గొన్నారు.

# నామినేటెడ్ పదవులలో ప్రాధాన్యత కల్పించండి..

**- టీడీపీ నేత భువన్ కుమార్ రెడ్డి**



**తిరుపతి, మేజర్న్యూస్:** తెలుగుదేశం పార్టీ బిజెపి లో కష్టపడి పని చేసే వారిని గుర్తించి నామినేటెడ్ పదవులలో ప్రాధాన్యత కల్పించాలని తెలుగుదేశం పార్టీ నాయకులు, టౌన్ బ్యాంకు మాజీ డైరెక్టర్ పీ. భువన్ కుమార్ రెడ్డి కోరారు. ఆదివారం తిరుపతిలో తెలుగుదేశం పార్టీ కార్యాలయ నిర్మాణ పూజకు ముఖ్య అతిథిగా విచ్చేసిన టిడిపి రాయలసీమ కోఆర్డినేటర్ మాజీ ఎమ్మెల్సీ దీపక్ రెడ్డి ని మాజీ కౌన్సిలర్, బిజెపి నాయకులు పి నవీన్ కుమార్ రెడ్డి, టౌన్ బ్యాంకు మాజీ డైరెక్టర్, తెలుగుదేశం పార్టీ నాయకులు పి భువన్ కుమార్ రెడ్డిలు మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించారు. తిరుపతి నియోజకవర్గంలో కూటమి ప్రభుత్వం ఆధ్వర్యంలో అభివృద్ధి కార్యక్రమాలతో పాటు స్థానిక రాజకీయాల గురించి దీపక్ రెడ్డితో సుదీర్ఘంగా చర్చించారు. అనంతరం మీడియాతో టిడిపి నేత భువన్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ త్వరలో విడుదల చేసే నామినేటెడ్ తెలుగుదేశం పార్టీలో క్రియాశీలకంగా కష్టపడే వారిని గుర్తించి పదవులు ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు. టిడిపి అధినేత చంద్రబాబు నాయుడు, యువనేత నారా లోకేష్ ల నేతృత్వంలో కూటమి ప్రభుత్వం అభివృద్ధి పథంలో దూసుకుపోతోందని చెప్పారు. మేనిఫెస్టోలో చెప్పిన విధంగా 98 శాతం పథకాలను అమలు చేసి ప్రజలంతా కూటమి ప్రభుత్వం వైపేనని బహిరంగంగా చెబుతున్నారని చెప్పారు. తిరుపతి నియోజకవర్గంలో కూటమి ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలతో రాబోయే మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికలలో ప్రజలు తెలుగుదేశం పార్టీ నేతృత్వంలోని కూటమి ప్రభుత్వానికి పట్టం కట్టేందుకు సిద్ధంగా ఉన్నారని చెప్పారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్, యువనేత విద్యా శాఖ మంత్రి నారా లోకేష్ ల నేతృత్వంలో 2047 నాటికి దేశంలోనే ఆంధ్రప్రదేశ్ నెంబర్ వన్ స్థానానికి చేరుకుంటుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ఇప్పటికే విశాఖపట్నం, అమరావతి నగరాలలో అభివృద్ధి పనులు వేలకోట్ల రూపాయలతో జరుగుతున్నాయని పి. భవన్ కుమార్ రెడ్డి తెలిపారు.



# పత్ర కులానికి ప్రత్యేకంగా కార్పొరేషన్ ఏర్పాటు చేయాలి

**పలమనేరు మేజర్ న్యూస్** రాష్ట్రవ్యాప్తంగా తొమ్మిది లక్షల పైన జనాభా ఉన్న పత్ర కులస్తులకు ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు చేయాల్సిన అవసరం ఉందని పత్ర సంఘ నాయకులు పలమనేరు నియోజకవర్గం శాసనసభ్యులు అమర్నాథ్ రెడ్డి, చిత్తూరు పార్లమెంటు సభ్యులు దగ్గుమల్ల ప్రసాద రావును ఆదివారం పలమనేరు ఏరియా ఆసుపత్రిలో కలిసి వినతిపత్రం అందించడం జరిగినది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.... పత్ర కులంలోని యువత ఉపాధి పొందుటకు ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు చేసి నిధులు కేటాయించాలని కోరారు. తమ న్యాయమైన కోర్కెను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి తమకు అండగా నిలవాలని వారు కోరారు. ఈ విషయమై ఇప్పటికే చాలామార్లు సీఎం చంద్రబాబుతో పాటు బీసీ సంక్షేమ శాఖా మంత్రి దృష్టికి తీసుకెళ్లినట్లు వారు పేర్కొన్నారు. దీనిపై స్పందించిన ఎమ్మెల్యే, ఎంపీ ప్రభుత్వానికి తెలియజేసి సహకరిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో టి.ఎన్.యు.ఎస్ సత్యసాయి జిల్లా అధ్యక్షులు రవీంద్ర నాయుడు, శ్రీ సత్యసాయి జిల్లాకు చెందిన తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు జల్లా బయప్ప, కదిరి నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ నాయకులు సూర్యనారాయణ, చిత్తూరు జిల్లాకు చెందిన తెలుగుదేశం సీనియర్ నాయకులు ఎస్. కృష్ణప్ప, జీ.వీ కృష్ణమూర్తి, కే సుబ్రహ్మణ్యం, ఆర్ వెంకటాచలపతి, గిరి ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యేను కలసి గోడు వెల్లబోసుకున్న వెంకట్రావ్ బాధితులు

**విచారణ చేపట్టాలని పోలీసులను ఆదేశించిన ఎమ్మెల్యే**





**పలమనేరు మేజర్ న్యూస్:** పలమనేరు శాసనసభ్యుల అమరనాథ రెడ్డిని ఆదివారం సాయంత్రం చీటిల పేరిట నమ్మి మోసపోయిన వెంకట్రావ్ బాధితులు కలసి తమ గోడును వెల్లబోసుకున్నారు. పట్టణానికి చెందిన బంగారు మరియు ఫైనాన్స్ వ్యాపారి వెంకట్రావ్ సుమారు 14 కోట్లకు ఐ.పి దాకలు చేసి పరారైన విషయం తెలిసిందే. దీంతో గత రెండు రోజులుగా పలమనేరు పరిసర ప్రాంతాలకు చెందిన వందల మంది బాధితులు ఆవేదన గురవుతూ అతని ఆచూకి కోసం వెతుకుతున్నారు. అయితే అసెంబ్లీ సమావేశాలకు హాజరై స్థానిక ఎమ్మెల్యే అందుబాటులో ఉన్నారని తెలుసుకున్న బాధితులు ఆదివారం ఆయన కలిసి తమ గోడును వెల్లబోసుకున్నారు. దీనిపై బాధితుల వివరాలను అడిగి తెలుసుకున్న ఎమ్మెల్యే వెంటనే స్పందించి జరిగిన సంఘటనపై పోలీసు అధికారులను అడిగి తెలుసుకున్నారు. దీనిపై వెంటనే చర్యలు తీసుకుని పరారీలో ఉన్న వెంకట్రావ్ ను గుర్తించి బాధితులకు న్యాయం జరిగేలా చూడాలని ఆయన డీఎస్పీ ప్రభాకర్ ను ఆదేశించారు. అయితే ఏదో విధంగా తమను ఆదుకోవాలని బాధితులు కన్నీటి పర్యంతం కాగా చట్టానికి అనుగుణంగాచర్యలు తీసుకోవడం జరుగుతుందని, అంతవరకు సమయమనం పాటించాలని బాధితులకు ఆయన సూచించారు. బాధితుల వెంట టిడిపి సీనియర్ నాయకులు బ్రహ్మయ్య తదితరులు పాల్గొన్నారు.

# స్థానిక ఎన్నికల్లో సత్తా చాటాలి

**- భాజపా రాష్ట్ర అధ్యక్షుడు మాధవ్ - నాయుడుపేట బిజెపి నేతలతో భేటీ**

**నాయుడుపేట, మేజర్న్యూస్** రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో భారతీయ జనతా పార్టీ పక్షాన పోరాడి ఆశించిన ఫలితాలు సాధించాలని ఆ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు మాధవ్ పిలుపునిచ్చారు. శనివారం విజయవాడలోని పార్టీ రాష్ట్ర కార్యాలయంలో నాయుడుపేటకు చెందిన భాజపా నేతలు ఆయనను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా నియోజకవర్గంలో పార్టీ బలోపేతం, ఎన్నికల వ్యూహాలపై చర్చించారు. అనంతరం మాధవ్ మాట్లాడుతూ.. కార్యకర్తలు, నాయకులు సమన్వయంతో పనిచేసి ప్రజల్లోకి వెళ్లాలని సూచించారు. త్వరలోనే తాను నాయుడుపేటలో పర్యటించి స్థానిక నాయకత్వానికి దిశానిర్దేశం చేస్తానని ఈ సందర్భంగా ఆయన హామీ ఇచ్చారు. రాష్ట్ర అధ్యక్షుడిని కలిసిన వారిలో బార్ అసోసియేషన్ అధ్యక్షుడు ఆశ చెంచుకృష్ణయ్య, పార్టీ నేతలు అమరావతి రామయ్య, చంద్రారెడ్డి, ఎస్సీ సెల్ మాజీ రాష్ట్ర కార్యదర్శి విజయభాస్కర్ తదితరులు ఉన్నారు.



# శేషాచల అడవుల్లో అరుదైన పక్షి జాతులు

**మూడు అరుదైన పక్షులను గుర్తించిన గరుడా అట్లాస్ బృందం**

**తిరుపతి ప్రకృతి సౌందర్యంలో ఆకట్టుకుంటున్న 274 పక్షిజాతుల గుర్తింపు**

**పక్షుల వైవిధ్యాన్ని మ్యాపింగ్ చేసి డేటాను సేకరిస్తున్న పరిశోధకులు, ఐజర్ బృందం**



**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** శేషాచల అడవులు వృక్ష సంపదకే కాదు...అరుదైన పక్షి జాతుల నిలయాలని గరుడా అట్లాస్ బృందం తేటతెల్లం చేసింది. ఇందులో భాగంగా తిరుపతి నేచర్ సొసైటీ, ఆంధ్రప్రదేశ్ అటవీ శాఖ సహకారంతో తిరుపతిలోని ఇండియన్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ సైన్స్ ఎడ్యుకేషన్ అండ్ రీసెర్చ్ (ఐజర్) బృందంతో పాటు దేశంలోని పలు రాష్ట్రాల నుంచి 50 మంది పరిశోధకులు పక్షిజాతుల గణన, వాటి వైవిధ్యం, మనుగడ, జీవన విధానంపై ప్రత్యేక సర్వే చేపట్టారు. 2022లో తిరుపతి బర్డ్‌అట్లాస్‌గా ప్రారంభించబడిన ఈ కార్యక్రమానికి పేరు మార్చి ప్రస్తుతం గరుడ అట్లాస్ పేరుతో పలు బృందాలుగా ఏర్పడి తిరుపతి పరిసర ప్రాంతాలలోనూ, శేషాచల అడవులలో సంచరించే పక్షిజాతుల డేటాను సేకరించేందుకు శ్రీకారం చుట్టింది. విడతల వారీగా అటవీ ప్రాంతాలలో సర్వే చేపట్టి అరుదైన పక్షి జాతులను కెమెరాలలో బంధిస్తున్నారు.





**ఇప్పటివరకు 274 పక్షిజాతుల గుర్తింపు...** తిరుపతి ఆధ్యాత్మిక నగరం గుర్తింపును పెంపొందిస్తూ మానవ సమాజంతో పక్షిజాతుల అనుబంధాన్ని బలోపేతం చేసేందుకు ఈ సర్వే చేపట్టినట్లు ఐజర్ బృందంలో పరిశోధకులు హరీష్ పేర్కొన్నారు. ఆదివారం గరుడ అట్లాస్ బృందం తిరుపతి దివ్యారామంలో మీడియా సమావేశం ఏర్పాటు చేశారు. ఆయన మాట్లాడుతూ మా బృందాలు సర్వే చేసే సమయంలో ఇప్పటివరకు తిరుపతి పరిసర ప్రాంతాలలో 55వేల పక్షుల గమనాలను పరిశీలించడం జరిగిందన్నారు. ఇందులో 274 పక్షిజాతులు ప్రకృతిలో మమేకమై ఉన్నాయని తెలిపారు. ఇప్పటి వరకు ఐదు ఎడిషన్లలో పక్షి జాతుల డేటాను సేకరించామని, వాటిని పూర్తి స్థాయిలో మ్యాపింగ్ చేశామని తెలిపారు.

**అరుదైన పక్షిజాతుల నమోదు...** తిరుపతి ప్రాంతంలో మొదటిసారిగా ఇండియన్ ఎల్లో టిట్ అనే అరుదైన పక్షిని కనిపెట్టామని, ఈ జాతికి దగ్గరగా ఉన్న పక్షులు నల్లమల కొండలలో ఉన్నాయని చెప్పారు. వీటితో పాటు ఎల్లో త్రోటెడ్ బుల్బుల్, లీసెర్ విష్లింగ్ డక్ బేబీ వంటి అరుదైన పక్షిజాతులు తిరుపతి ప్రకృతిలో ఉండటం విశేషమన్నారు. కొండలపై నివసించే రాప్టర్ ఐన్ షాహీన్ ఫాల్కన్ పక్షిని సైతం తిరుమల ఘాట్ రోడ్డులో ఆవాసాలు ఏర్పాటు చేసుకోవడం హర్షనీయమని తెలిపారు. ఈ సమావేశంలో పుష్యామిత్ర, టీఎన్ఎస్ ప్రతినిధి పి.రామచంద్రారెడ్డి, అటవీశాఖ సిబ్బంది పాల్గొన్నారు.





## నేడు నగరపాలక సంస్థలో ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక



**తిరుపతి బ్యూరో, మేజర్‌న్యూస్:** తిరుపతి నగరపాలక సంస్థ కార్యాలయంలో నిర్వహించే డయల్ యువర్ కమిషనర్, ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని నగరపాలక సంస్థ కమిషనర్ ఎన్.మౌర్య ఐఏఎస్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. తిరుపతి నగరపాలక సంస్థ కార్యాలయంలో నేడు ఉదయం 10 గంటల నుండి 2 గంటల వరకు ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమం, 10.30 నుండి 11.30 గంటల వరకు డయల్ యువర్ కమిషనర్ కార్యక్రమం జరుగుతుందని తెలిపారు. ఫోన్ ద్వారా పిర్యాదులు చేసేవారు 0877-2227208కి కాల్ చేసి మాట్లాడవచ్చని, ఈ కార్యక్రమాలను సద్వినియోగం చేసుకోవాల్సిందిగా తిరుపతి ప్రజలకు కమిషనర్ ఎన్.మౌర్య తెలియజేశారు. అర్జీదారులు వినతిపత్రంతో పాటు ఆధార్‌కార్డు జతపరిచి, పని చేయు ఫోన్ నంబర్లను పొందుపరచాలని కమిషనర్ తెలిపారు.

## నగర పాలక సంస్థ ఆధ్వర్యంలో హ్యాపీ సండే

**చిత్తూరు కార్పొరేషన్, మేజర్‌న్యూస్:** నగర ప్రజలకు ఆహ్లాదకర, ఆనందమయ జీవనం అలవాటు చేసే దిశలో నెలలో రెండు ఆదివారాలు హ్యాపీ సండే కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లునగరపాలక ఆరోగ్య అధికారి డా.పి.లోకేష్ తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాలమేరకు కమిషనర్ పి నరసింహప్రసాద్ ఆధ్వర్యంలో ఆదివారం పీవీకేఎన్ కళాశాల వద్ద హ్యాపీ సండే కార్యక్రమాన్ని నిర్వహించారు. క్రికెట్, ఇతర క్రీడా పోటీలు నిర్వహించారు. ఎంహెచ్వో మాట్లాడుతూ నగరంలోని ప్రజలకు ఆహ్లాదకరమైన వాతావరణంలో ప్రశాంతమైన, సంతోషకర జీవనాన్ని అందించే క్రమంలో రెండవ, నాల్గవ ఆదివారాల్లో సాంస్కృతిక, వినోద, ఆటల పోటీల కార్యక్రమాలతో హ్యాపీ సండే కార్యక్ర`మాలు నిర్వహిస్తున్నట్లు చెప్పారు. కార్యక్రమంలో నగరపాలక అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.




## ఎస్ఐగా అజయ్ కుమార్ బాధ్యతలు స్వీకరణ

**సూళ్లూరుపేట, మేజర్‌న్యూస్:** తిరుపతి జిల్లా సూళ్లూరుపేట పోలీస్‌స్టేషన్‌లో నూతన సబ్ ఇన్స్ పెక్టర్‌గా అజయ్ కుమార్ ఆదివారం ఉదయం బాధ్యతలు స్వీకరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ 'పట్టణ, పరిసర ప్రాంతాల్లో ఉన్న ట్రాఫిక్ సమస్యలు, జాతీయ రహదారిపై తరుచూ జరుగుచున్న ప్రమాదాల నివారణకు ప్రత్యేక దృష్టి సారిస్తామని తెలిపారు. అంతే కాకుండాపై అధికారుల ఆదేశాల మేరకు పట్టణ ప్రాంతంలో గంజాయి విక్రయాలు, మద్యం సేవించి వాహనాలు నడిపే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని చెప్పారు. అదేవిధంగా చట్టవిరుద్ధ కార్యకలపాలకు ఎట్టి పరిస్థితుల్లో సహించబోమని హెచ్చరించారు. పట్టణ, గ్రామీణ ప్రజలు పోలీసులకు సహకరించాలని అన్నారు. ఇందులో భాగంగా స్టేషన్ సిబ్బంది ఎస్సై కు శుభాకాంక్షలు తెలిపారు.



# ఎమరాల్డ్స్ కళాశాలలో ఘనంగా ఈక్వెస్ట్

**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** ఎల్.ఐ.సి రోడ్లోని ఎమరాల్డ్స్ డిగ్రీ కళాశాలలో బిబిఏ ప్రథమ ద్వితీయ తృతీయ సంవత్సరం విద్యార్థులకు ఈక్వెస్ట్ 26 పేరిట వినూత్న కార్యక్రమం ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా కళాశాల సంచాలకులు గిరిధర్, విశ్వనాథ్ హాజరై జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఇందులో స్టాక్ గేమ్, బిజినెస్ క్విజ్, స్పార్క్స్ బిజినెస్ ప్రపోజల్, యాడ్ గేమ్ విభాగాలలో పోటీలలో విద్యార్థిని విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొని తమ ప్రతిభ పాటలను ప్రదర్శించారు. తరచూ విద్యార్థులకు ఇటువంటి కార్యక్రమాలలో పాల్గొంటే ఉద్యోగ అవకాశాలు మెరుగుపరుచుకునేందుకు అవసరమని నైపుణ్యాలను పెంపొందించుకోవచ్చు అని సూచించారు. అనంతరం ముగింపు కార్యక్రమంలో కళాశాల ఉపసంచాలకులు ఎం మునిరత్నం విజేతలను ప్రకటించారు. ఇందులో స్పార్క్స్ ప్రథమ స్థానంలో జి పూజశ్రీ, ద్వితీయ స్థానంలో ఎస్ కావ్య, స్టాక్ గేమ్ ప్రథమ స్థానంలో ఎం.హిమజ, జి.రూపశ్రీ, ద్వితీయ స్థానంలో ఎ.క్రిష్ణ, టి.తన్మయి, బిజినెస్ ప్రపోజల్ ప్రథమ స్థానంలో బి. భవ్యశ్రీ, జి.మైథిలి, ద్వితీయ స్థానంలో ఎస్.భరత్ పరీక్, ఎస్.విశాల్ సేన్, బిజినెస్ క్విజ్ ప్రథమ స్థానంలో జి.జశ్వంత్, ఎస్.సాయి కౌశిక్, ద్వితీయ స్థానంలో ఇ.హారిక, షేక్ జసిర, యాడ్ గేమ్లో ప్రథమ స్థానంలో పి.రాజ్యి, షేక్ జసిర, ఎస్.కావ్య, ఎల్.నందిని, ద్వితీయ స్థానంలో కె.శ్రీజ, వి.త్రిషన్య, ఎస్.వైష్ణవి, బి. అనుష నిలిచారు. ఈ పోటీలకు ప్రత్యేక ఆకర్షణగా నిలిచిన యంగ్ మేనేజర్ అవార్డును పి.రాజ్యి విద్యార్థిని కైవసం చేసుకుంది. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ జాఫర్వల్లి, భాను కిరణ్, డా॥రవి, రమేష్, నళిని, గురవయ్య, శివారెడ్డి, విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.




# ఏప్రిల్ 14న ఘనంగా "తమిళ సంవత్సరాది" వేడుకలు

**తిరుపతి మొదలియార్ సంఘం పిలుపు**

**తిరుపతి సిటీ, మేజర్‌న్యూస్:** ఏప్రిల్ 14వ తేదీ "తమిళ నూతన సంవత్సరం"ను పురస్కరించుకుని తిరుపతిలోని ఓ ప్రైవేట్ ఫంక్షన్ హాల్ నందు వేడుకలు ఘనంగా నిర్వహించనున్నట్లు తిరుపతి మొదలియార్ సంఘం అధ్యక్షుడు రామస్వామి వెంకటేశ్వర్లు తెలిపారు. ఆదివారం స్థానిక ప్రెస్‌క్లబ్ నందు జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ మార్చి 8వ తేదీ నుంచి మొదలియార్ కుటుంబ సభ్యులందరికీ వివిధ వయసుగల వారీగా క్రీడా పోటీలు, ముగ్గుల పోటీలు,పాటల పోటీలు నిర్వహించడం జరుగుతుందన్నారు. పోటీల్లో పాల్గొనే ఉత్సాహవంతులు వారి పేర్లను ఈనెల 23వ తేదీ నుండి మార్చి 5వ తేదీ వరకు స్థానిక ఎల్ఐసి రోడ్డు లోని మొదలియార్ సంఘం కార్యాలయం నందు ఉదయం 9 నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు,సాయంత్రం 4 గంటల నుంచి రాత్రి 7 గంటల వరకు వారి పేర్లను నమోదు చేసుకోవచ్చన్నారు.మొదలియార్ కుటుంబ సభ్యులందరికీ ఆటలు, పాటలు,క్రీడా పోటీలను మహిళా దినోత్సవం రోజు అయిన 8 వ తేదీ నుండి నిర్వహిస్తామన్నారు. గెలుపొందిన విజేతలకు తమిళ సంవత్సరాది వేడుకలు నిర్వహించే ఫంక్షన్ హాల్ నందు ఏప్రిల్ 14వ తేదీ బహుమానం అందజేయడం జరుగుతుందని పేర్కొన్నారు. కావున నగరంలోని మొదలియార్ కుటుంబ సభ్యులందరూ నూతన సంవత్సర వేడుకల్లో పాల్గొని కార్యక్రమాన్ని జయప్రదం చేయాల్సిందిగా ఆయన పిలుపునిచ్చారు. మరిన్ని వివరాలకు సంఘం ప్రధాన కార్యదర్శి టి.అంబిక 8179337115, కార్యదర్శి ఎం.మోహన్ 970425783, ఆర్గనైజర్ టీ.పార్థసారథి 9393675757 సంప్రదించాల్సిందిగా ఆయన కోరారు. సమావేశంలో మొదలియార్ సంఘం ప్రతినిధులు ఏపీఎం.శ్రీనివాసులు, టి.అంబిక, టి.పార్థసారథి, పునీత వరదరాజన్, ఆర్.శ్రీనివాసులు, వైదీశ్వరన్, అలిమేలు, భరత్ పాల్గొన్నారు.



# అధునాతన సాంకేతికత పరిజ్ఞానంతో టిడిపి నూతన భవన నిర్మాణం



**చిత్తూరు ప్రతినిధి మేజర్ న్యూస్:** జిల్లా కేంద్రమైన చిత్తూరులో నూతనంగా నిర్మించ తలపెట్టిన తెలుగు దేశం పార్టీ భవన నిర్మాణానికి ఆదివారం భూమి పూజను పండుగ వాతావరణంలో నిర్వహించారు. ఆంధ్రప్రదేశ్లోని ఏడు పార్లమెంటు నియోజకవర్గాలలో టిడిపి నూతన భవన నిర్మాణానికి శ్రీకారం చుట్టిన విషయం విధితమే. ఇందులో భాగంగా చిత్తూరులోని ఏపియస్ఆర్టిసి సమీపంలో నూతనంగా నిర్మించనున్న తెలుగుదేశం పార్టీ భవనానికి, ఆ పార్టీ పార్లమెంటు జిల్లా అధ్యక్షులు షణ్ముగం రెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి సునీల్ చౌదరి నేతృత్వంలో సాంప్రదాయాలను అనుసరించి, శాస్త్రోక్తంగా నిర్వహించిన ఈ కార్యక్రమంలో చిత్తూరు జిల్లా ఇన్చార్జి మంత్రి రాంప్రసాద్ రెడ్డి, చిత్తూరు పార్లమెంటు సభ్యులు దగ్గుమళ్ళ ప్రసాదరావు, మాజీ ఎమ్మెల్సీ దొరబాబు, ప్రభుత్వ విప్, జీడి నెల్లూరు ఎమ్మెల్యే డాక్టర్ థామస్, పూతలపట్టు ఎమ్మెల్యే మురళీమోహన్, చిత్తూరు ఎమ్మెల్యే గురజాల జగన్మోహన్, నగిరి ఎమ్మెల్యే భాను ప్రకాష్, చూడ ఛైర్పర్సన్ కఠారి హేమలత, తెలుగు దేశం పార్టీ కుటుంబ సభ్యులు పాల్గొని,పునాది రాయిని వేశారు. అనంతరం చిత్తూరు జిల్లా తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో జరిగిన సమావేశంలో జిల్లా ఇన్చార్జి మంత్రి రాంప్రసాద్ రెడ్డి మాట్లాడారు. టిడిపి అధినేత, రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలో పనిచేయడం చాలా సంతోషంగా ఉందన్నారు. రాష్ట్రవ్యాప్తంగా తెలుగుదేశం పార్టీకి సంబంధించి నూతన భవనాల ఏర్పాటుకు పార్టీ అధిష్టానం కంకణం కట్టుకోవడం శుభ పరిణామం అన్నారు. ఆధునిక హంగులతో కొత్త భవనాలు రూపుదిద్దుకోనున్నాయని ఆయన చెప్పారు. కార్యకర్తల సంక్షేమానికి కృషి చేస్తున్న ఏకైక పార్టీ అన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు షణ్ముఖ రెడ్డి, సునీల్ చౌదరి, ఎంపీ దగ్గుమల్ల ప్రసాదరావు ఎమ్మెల్యేలు గురజాల జగన్మోహన్, కలికిరి మురళీమోహన్, భాను ప్రకాష్, చంద్ర ప్రకాష్, టిడిపి జిల్లా కార్యాలయ కార్యదర్శి మోహన్ రాజ్, కోదండ యాదవ్ ,సురేంద్ర కుమార్, చూడ చైర్మన్ కటారి హేమలత, నగరం మేయర్ ఆముదలతోపాటు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



## ఘనంగా ఛత్రపతి శివాజి జయంతి వేడుకలు

**పుంగనూరు మేజర్ న్యూస్:** పట్టణంలోనిజెడ్పి గెస్ట్ హౌస్ వద్దకు హిందూ బంధువులు ఆదివారం చేరుకొని చత్రపతి శివాజీ చిత్ర పటానికి పూల మాలలు వేసి ఘన నివాళు లర్పించారు. హిందూ ధర్మ పరిరక్షకుడిగా, దేశం కోసం, దైవం కోసం పోరాడిన మహా యోధుడు ఛత్రపతి శివాజీ మహరాజ్ అని,భారతీయుల గుండెల్లో ఆయన ఆరని జ్యోతి అని పలువురు వక్తలు అన్నారు.అనంతరం బైక్ ర్యాలీగా ఎన్ టి ఆర్ సర్కిల్,ప్రవేటు బస్టాండ్, ముడ్డెప్ప సర్కిల్,బజారు వీధి మీదుగా నగరి ప్యాలస్ పట్టణ పుర విధుల్లో బైక్ ర్యాలీ నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో హిందూ బంధువులు పాల్గొన్నారు.



# ఫైట్ ఫర్ సోషియల్ జస్టిస్ కార్యవర్గ సమావేశం ఏర్పాటు

**చితూరు ప్రతినిధి మేజర్ న్యూస్ :** డిజిటల్ పదును దాల్చిన సమాచార హక్కు జీవో 25తో ఆన్లైన్ దరఖాస్తులకు మార్గం. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం చారిత్రాత్మక నిర్ణయం తీసుకుంటూ జీవో ద్వారా సమాచార హక్కు చట్టానికి డిజిటల్ రూపం ఇచ్చింది. సుప్రీంకోర్టు ఆదేశాల మేరకు నేషనల్ ఇన్ఫర్మేటిక్స్ సెంటర్ సహకారంతో రూపొందించిన (ఆర్టీఐ) ఆన్లైన్ వ్యవస్థను రాష్ట్ర ప్రభుత్వం ప్రారంభించింది. ఇకపై పౌరులు ఇంటి నుంచే తమ స్మార్ట్ఫోన్ లేదా కంప్యూటర్ ద్వారా దరఖాస్తులు సమర్పించుకోవచ్చు వ్యవస్థాపక అధ్యక్షుడు పొన్నా రవికుమార్ మాట్లాడుతూ ప్రజాస్వామ్యంలో పౌరుడే ప్రభువని, ప్రభుత్వ వ్యవహారాలపై ప్రశ్నించే హక్కు ప్రతి పౌరుడికీ ఉందని ఆయన అన్నారు. సుప్రీంకోర్టు ఆదేశాలకు




అనుగుణంగా సుప్రీంకోర్టు పలుమార్లు సమాచార హక్కు పౌరుడి ప్రాథమిక హక్కు అని స్పష్టం చేశారు .ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అధ్యక్షులు జన్నావుల సురేంద్ర మాట్లాడుతూ (ఆర్టీఐ) ఫైట్ ఫర్ సోషియల్ జస్టిస్ అధికారులకు ప్రజలకు మధ్య వారధిగా ఉంటూ ప్రజల సమస్యలను పరిష్కరిస్తామని, ప్రభుత్వ మరియు ప్రైవేటు కార్యాలయాల్లో అధికారుల పనితీరును జవాబుదారీతనం, పారదర్శకంగా జరిగేలా ఆర్టీఐ ఫైట్ ఫర్ సోషియల్ జస్టిస్ పనిచేస్తుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జాతీయ అధ్యక్షులు పొన్ను రవి, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కమలాకర్ రాజు, సుందరం, వెంకటరెడ్డి, చిత్తూరు జిల్లా అధ్యక్షులు సురేంద్ర ఇతర కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

# బాల్యవివాహాల విముక్తి ప్రచార రథాన్ని ప్రారంభించిన మంత్రి



**చిత్తూరు ప్రతినిధి మేజర్ న్యూస్ :** బాల్య వివాహాలపై అవగాహన కల్పించేలా రియల్ స్వచ్ఛంద సంస్థ రూపొందించిన ప్రచార రథాన్ని ఆదివారం జిల్లా ఇన్చార్జి మంత్రి మండపల్లి రాంప్రసాద్ రెడ్డి ఎంపీ దగ్గుమల్ల ప్రసాదరావు, ప్రారంభించారు. బాల్య వివాహాల పై గ్రామీణ ప్రాంతాల్లో అవగాహన కల్పించేలా స్వచ్ఛంద సంస్థలు ముందుకు రావడం ఎంతో అభినందనీయమని, సమిష్టిగా స్వచ్ఛంద సంస్థలు బాల్యవివాహాల విముక్తి కోసం గ్రామీణ ప్రాంతాల్లో విస్తృతంగా ప్రచారం చేయాలని సూచించారు. బాల్య వివాహాల విముక్తి కోసం రియల్ స్వచ్ఛంద సంస్థ నిర్వహిస్తున్న ప్రచారం ఎంతో అభినందనీయమని చిత్తూరు ఎమ్మెల్యే గురజాల జగన్మోహన్ ,పూతలపట్టు ఎమ్మెల్యే కలికిరి మురళీ మోహన్, జీడీ నెల్లూరు ఎమ్మెల్యే తామస్ స్వచ్ఛంద సంస్థ నిర్వాహకులు రామారావును అభినందించారు. బాల్య వివాహాలను చట్టపరంగా ప్రభుత్వమే నిర్మూలించడం సాధ్యం కాదని స్వచ్ఛంద సంస్థలు, సమాజం పట్ల బాధ్యత కలిగిన వ్యక్తులు అవగాహన కల్పించాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు.

## సైబర్ నేరగాళ్ల పట్ల అప్రమత్తంగా ఉండండి



**తిరుపతి ఎడ్యుకేషన్ మేజర్ న్యూస్** దేశంలో సైబర్, ఆర్థిక నేరగాళ్ల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని..... ఉచ్చులో పడకండని టిటిడి పాలకమండల సభ్యులు జి భాను ప్రకాష్ రెడ్డి పేర్కొన్నారు. ఆదివారం సెవెన్ హిల్స్ ఫార్మసీ కళాశాలలో మన్ కీ బాత్ 131వ ఎపిసోడ్ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని పెన్షన్, సబ్సిడీ, బీమా, యూపీఐ బ్యాంక్ ఖాతాతో అనుసంధానమై ఉన్నాయి, బ్యాంకులు మన బ్యాంకు ఖాతాలు సురక్షితంగా ఉండడం కోసం ఎప్పటికప్పుడు రీ ఈ కేవైసీ నిర్వహిస్తూ ఉంటాయన్నారు. సైబర్ నేరగాళ్లు నకిలీ ఫోన్ కాల్, ఎస్ఎంఎస్, నకిలీ లింకులు పంపిస్తూ మోసాలకు పాల్పడుతుంటారు.... అలాంటి వారి పట్ల జాగ్రత్తగా ఉండాలని సూచించారు. దేశ అభివృద్ధికి యువతీ యువకులు సేవలందించాలని కోరారు. మన్ కీ బాత్ కార్యక్రమంలో ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్సీ ద్వారా మన ప్రాచీన గ్రంథాలు, పురాతన జ్ఞానాన్ని, వ్రాత పత్రాలను ఎలా సంరక్షించుకోవాలి, నేటి తరానికి అనుగుణంగా ఎలా మార్పు చేస్తున్నాయో అనే విషయాల పట్ల చేసిన ప్రసంగం విద్యార్థులను ఆకట్టుకుంది. ఈ కార్యక్రమంలో బీజేవైఎం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి హరికృష్ణ , కాలేజ్ ప్రిన్సిపాల్ రాజు, కళాశాల విద్యార్థినీ,విద్యార్థులు పాల్గొని కార్యక్రమాన్ని ఆలకించారు.

# ఆత్మవిశ్వాసాన్ని పెంపొందించేవి క్రీడలే

### సిట్విన్ సీఈవో



**వెదురుకుప్పం, మేజర్న్యూస్:** మనిషి యొక్క ఆత్మవిశ్వాసాన్ని పెంపొందించేవి క్రీడలే అని సెట్విన్ సీఈవో డాక్టర్ యశ్వంత్ అన్నారు. భారత ప్రభుత్వం యువజన వ్యవహారాలు క్రీడా మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో తిరుపతి జిల్లా స్థాయి పురుషుల వాలీబాల్ పోటీలు యూత్ హాస్టల్ మైదానంలో నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా సెట్విన్ సీఈవో పాల్గొని మాట్లాడారు. యువత ఆరోగ్యంగా ఉండాలంటే, ఆత్మవిశ్వాసం పెంపొందించుకోవాలంటే నిరంతరం క్రీడల్లో పాల్గొనడం ఎంతో అవసరమని తెలిపారు. చదువుతో పాటు ఆటలు, పాటలు, మాటల్లో నైపుణ్యాన్ని పెంపొందించుకుంటే సమగ్ర వ్యక్తిత్వ వికాసం సాధ్యమవుతుందని ఆయన పేర్కొన్నారు. మై భారత్ ఉమ్మడి చిత్తూరు జిల్లా యువజన అధికారి ప్రదీప్ కుమార్ మాట్లాడుతూ క్రీడలు శారీరిక దృఢత్వంతో పాటు మానసిక వికాసాన్ని కూడా పెంపొందిస్తాయన్నారు. మై భారత్ కమిటీ సభ్యులు సోమశేఖర్ మాట్లాడుతూ విద్యార్థులు క్రీడలను తమ జీవితంలో ఒక భాగంగా ఎంచుకోవాలని సూచించారు. మాస్ అధ్యక్షుడు కే జ్ఞాన శేఖర్ రెడ్డి మాట్లాడుతూ యువత అందరూ స్వచ్ఛందంగా మై భారత్ కార్యక్రమంలో పాల్గొని, కేంద్ర ప్రభుత్వ అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ పోటీల్లో పురుషుల వాలీబాల్ సంబంధించి 16 జట్లు పాల్గొనడం జరిగిందని, మొదటి బహుమతి ఎస్వీ యూనివర్సిటీ టీంకు 6000 రూపాయలు, రెండవ బహుమతిగా బాలాజీ వాలీబాల్ టీంకు 4000 రూపాయలు నగదు బహుమతులుగా అందించడం జరిగిందన్నారు. కార్యక్రమంలో గణాంక అధికారి బాబు రెడ్డి, మాస్ అధ్యక్షుడు జ్ఞాన శేఖర్ రెడ్డి, నాయక్, అరుణ, జూలియన్ రాజు, స్టేడియం సిబ్బంది, మై భారత్ కేంద్ర సిబ్బంది, వాలంటీర్లు పాల్గొన్నారు.






## పేట ' పురపాలక సంఘంలో ఘనంగా హ్యాపీ సండే

**సూళ్లూరుపేట, మేజర్‌న్యూస్:** తిరుపతి జిల్లా సూళ్లూరుపేట పురపాలక సంఘంలో ప్రతి నెల 2, 4వ ఆదివారం హ్యాపీ సండే కార్య క్రమాన్ని పురపాలక కమీషనర్ కె.చిన్నయ్య, ఆధ్వర్యంలో స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాల ఆవరణంలో ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు ప్రతి నెలలో 2 ఆదివారాలు హ్యాపీ సండే అనే కార్యక్రమం ద్వారా పట్టణ ప్రజలతో మమేకం కావడం జరుగుతుందన్నారు. అంతే కాకుండా జీవనంలో ఆనందం, భావోద్వేగ శ్రేయస్సు, పెంపు శారీరకంగా చురుకైన ఉత్సాహం, పొరుగు వారిలో నమ్మకం, ప్రేమానుబంధం, బలోపేతం, పౌర బాధ్యతా భావం పెంపొందించడం జరుగు తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో సూళ్లూరుపేట పట్టణ తెలుగుదేశం పార్టీ , ఏయంసి ఛైర్మెన్ ఆకుతోట రమేష్, మున్సిపల్ సిబ్బంది, సచివాలయ సిబ్బంది, కూటమి నాయుకులు ' పాల్గొన్నారు.

## వరసిద్ధిని కళ్యాణం కమనీయం



**యాదమరి, మేజర్‌న్యూస్:** వరసిద్ధిని కళ్యాణం కే కొత్తూరు గ్రామంలో ఘనంగా ఆదివారం నిర్వహించారు. ఓటివారిపల్లి గ్రామపంచాయతీ కే.కొత్తూరు గ్రామంలోని విఘ్నేశ్వర ఆలయంలో వైభవంగా 11వ వార్షికోత్సవ మహోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఉదయం మూల విరాట్‌కు ప్రత్యేకంగా అభిషేకం నిర్వహించి, పుష్ప అలంకరణ చేసి భక్తులకు దర్శనం కల్పించారు. అనంతరం స్వామి వారి కల్యాణోత్సవం కనులవిందుగా నిర్వహించారు. అన్న దానం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ పత్తిపాటి భగవతి, రాజేంద్ర నాయుడు, మనోహర్ నాయుడు, వేణుగోపాల్ నాయుడు, నాగయ్య మోహన్ శెట్టి, సురేష్, ఫీల్డ్ అసిస్టెంట్ కిషోర్ నాయుడు, గౌతమ్ కుమార్, వెంకటేష్ నాయుడు లోకనాథం నాయుడు, ప్రవీణ్ నాయుడు, సుబ్బానాయుడు, పార్థసారధి రెడ్డి, గ్రామస్తులు పాల్గొన్నారు.

## నేడు కలెక్టరేట్‌లో ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం

### ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి
### జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్



**చిత్తూరు కలెక్టరేట్ మేజర్‌న్యూస్:** నేడు జిల్లా కలెక్టరేట్‌లో ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమాన్ని కలెక్టరేట్లోని సమావేశ మందిరంలో సోమవారం ఉదయం 9.30 గంటల నుంచి మధ్యా హ్నం 2 గంటల వరకు నిర్వహించడం జరుగుతుందని, ఈ కార్యక్ర మంలో అన్ని శాఖల జిల్లా అధికారులు పాల్గొంటారని తెలిపారు. ప్రజా ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థ అర్జీల స్వీకరణ కార్యక్రమాన్ని జిల్లా కేంద్రంతో పాటు మండల,డివిజనల్ స్థాయిలో కూడా నిర్వహిస్తామని జిల్లా కలెక్టర్ అన్నారు.అర్జీదారులు వారి యొక్క అర్జీలు నమోదు చేసుకోవడానికి మీకోసం డాట్ ఏపీ డాట్ జివో వి డాట్ ఇన్ వెబ్సైట్ నందు కూడా వారి యొక్క అర్జీలు నమోదు చేసుకోవచ్చునని, అలాగే వారి యొక్క అర్జీల నమోదు నమోదైన అర్జీల గురించి వాటి యొక్క స్థితి దానికి సంబంధించి ఇన్ఫర్మేషన్ ఏమన్నా తెలుసుకోవాలి అన్నప్పుడు 1100కి నేరుగా కాల్ చేయవచ్చని కలెక్టర్ ఓ ప్రకటనలో తెలిపారు.

## సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణీ

### లబ్ధిదారుల కుటుంబాల కృతజ్ఞతలు

**కుప్పం, మేజర్‌న్యూస్:** కుప్పం మండల పరిధిలోని నాయనూరు గ్రామంకు చెందిన ఇద్దరు లబ్ధిదారులకు ముఖ్యమంత్రి సహాయనిధి నుంచి మంజూరైన ఆర్థిక సహాయ చెక్కులను స్థానిక ప్రజాప్రతినిధులు అందజేశారు. గ్రామానికి చెందిన పి. అశ్వత్ నారాయణ అనారోగ్య కారణంగా చికిత్స పొందుతున్న నేపథ్యంలో సీఎం రిలీఫ్ ఫండ్ నుంచి రూ.47,900 మంజూరైంది. ఈ చెక్కును నాయనూరు పంచాయతీ యూనిట్ ఇన్‌చార్జ్ శివకుమార్, మాజీ ఎంపీటీసీ పీవీ మురుగేష్, పార్టీ అధ్యక్షుడు కృష్ణమూర్తి, యూత్ అధ్యక్షుడు పి. ప్రసాద్ కుమార్, పీజీ రామచంద్ర, పీజీ శివకుమార్, జేసీబీ మురళి, లక్ష్మణ్ కుమార్, డీలర్ శామప్ప శేఖర్ తదిత రులు అశ్వత్ నారాయణకు ఆయన భార్య సుగుణమ్మ, కుమారుడు వినోద్ సమక్షంలో అందజేశారు. అదేవిధంగా గ్రామానికి చెందిన వసంతమ్మ కుటుంబా నికి రూ.97,800 సీఎం రిలీఫ్ ఫండ్ నుంచి మంజూరైంది. ఆమె అనారోగ్యంతో మరణించిన నేపథ్యంలో కుటుంబ సభ్యులకు ఈ ఆర్థిక సహాయం అందించారు. ఈ సందర్భంగా లబ్ధిదారుల కుటుంబ సభ్యులు రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకు కృతజ్ఞతలు తెలిపారు. అలాగే సహకరించిన ఎమ్మెల్సీ డా. కంచర్ల శ్రీకాంత్, ఏపీఎస్ఆర్టీసీ వైస్ చైర్మన్ పీఎస్ మునిరత్నం, పీకేఎం-యూడీఏ చైర్మన్ డా. సురేష్ బాబు వారికి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. ప్రభుత్వం అందిస్తున్న సీఎం రిలీఫ్ ఫండ్ పథకం ఆపదలో ఉన్న కుటుంబాలకు ఆర్థికంగా పెద్ద ఊరట కలిగిస్తోందని గ్రామస్తులు పేర్కొన్నారు.



## తిరుమల శ్రీవారిని దర్శించుకున్న పలువురు ప్రముఖులు

**తిరుమల, మేజర్‌న్యూస్:** తిరుమల శ్రీ వెంకటేశ్వర స్వామి వారిని పలువురు ప్రముఖులు ఆదివారం ఉదయం దర్శించుకున్నారు. వీరిలో కేంద్రమంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్, రాష్ట్ర మంత్రి అచ్చం నాయుడు, ప్రభుత్వ విప్పు బొలిశెట్టి శ్రీనివాస్ తదితరులు ఉదయం వీఐపీ విరామ సమయంలో దర్శన సమయంలో కుటుంబ సభ్యులతో కలిసి తిరుమల శ్రీవారిని దర్శించుకున్నారు. దర్శన అనంతరం వీరికి ఆలయంలోని రంగనాయకుల మండపంలో వేద పండితులు ఆశీర్వచనం పలకగా టిటిడి అధికారులు తీర్థప్రసాదాలు అందజేశారు.





